# గురుబ్రహ్మానగర్ వాసులను బెదిరించిన దానం

**గురుబ్రహ్మానగర్ వాసులు ఆగ్రహం**

**పంజగుట్ట, ఆగస్టు 20 (ప్రభాతవార్త):** ఎమ్మెల్యే దానం నాగేందర్ బడా బబాబుల పక్షమా లేక బడుగుల పక్షమా అంటూ గురుబ్రహ్మానగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు తరాలుగా ఇక్కడ నివశిస్తున్న తమను బలవంతంగా పంపించే కుట్రలను ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. గురుబ్రహ్మానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటస్వామి, గురుబ్రహ్మానగర్ వాసులు కృష్ణవేణి, కుక్కల లక్ష్మీ నరసమ్మ తదితరులు మంగళవారం విలకరులతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని గురుబ్రహ్మానగర్‌కు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వలస కూలీలు దాదాపు నలభై ఏళ్ళ క్రితం వలస వచ్చి తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. 2009లో అప్పటి ప్రభుత్వం పేదలకు ఇళ్ళస్థలాలు కేటాయిస్తూ పట్టాలు సైతం జారీ చేసిందని వారు తెలిపారు. తమకు ఇందిరమ్మ ఇలుల్ల నిర్మిస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ మాట్లాడుతూ అత్యధిక కాలం ఎమ్మెల్యేగా పని చేశానని చెబుతున్న దానం ఆయన నియోజకవర్గంలో పేదలకు ఇళ్ళు కట్టించలేకపోయారని మండిపడ్డారు. దానం స్వార్ధ ప్రయోజనాల కోసం పేద ప్రజల ఉసురు తీసుకుంటున్నారని విమర్శించారు. ఇటీవల తమ కాలనీలో పరనయటించిన దానం త్వరలో మీ ఇళ్ళు కూల్చేస్తారు..నా దగ్గరికి వచ్చినా ప్రయోజనం ఉండదంటూ భయపెడుతున్నారని వారు వాపోయారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన రేవంత్‌రెడ్డి తమకు న్యాయం చేయాలని, బలవంతంగా తరలించే ప్రయత్నం చేస్తే ఆత్మహత్యలకైనా వెనకాడబోమని వారు హెచ్చరించారు.

హైదరాబాద్ వార్త





## నిండు కుండలా 'హుస్సేన్‌సాగర్'

**హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** భారీ వర్షాల కారణంగా హుస్సేన్ సాగర్‌లో నీటి మట్టం పెరిగింది. ఎఫ్టీఎల్ లెవల్ 513.41 మీటర్లు కాగా, ప్రస్తుతంవరకు 513.60 మీటర్లకు వాటర్ లెవల్ చేరింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానకు హుస్సేన్‌సాగర్ జలాశయం నిండు కుండలా తలపిస్తుంది. వరద ఉధృతి పెరగడంతో అధికారులు పైనుంచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నీటి విడుదల సందర్భంగా దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. మరోవైపు హుస్సేన్‌సాగర్ ఎఫ్టీఎల్ లెవల్‌ను నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి పరిశీలించారు. వరద ఉధృతి పెరగడంతో హుస్సేన్ సాగర్ నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. దిగువ ప్రాంతాల్లోనూ ప్రజలను అధికారులను అప్రమత్తం చేస్తున్నామని వివరించారు. ఎక్కడా ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ఎమర్జెన్సీ టీంలను అలెర్ట్‌గా ఉంచామని వెల్లడించారు. రామ్‌నగర్‌లో జరిగిన సంఘటనపై సిఎం దృష్టికి తీసుకెళ్ళి వారి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఇంకెక్కడా అలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని క్లారిటీ ఇచ్చారు.

## 'మెట్రో'లో కిక్కిరిసిన జనం



**హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** నగరంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మెట్రోకి ఒక్కసారిగా రద్దీ పెరిగిపోయింది. దీంతో మెట్రోలో ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. ప్రయాణికులు పక్కకు కదలలేని స్థితిలో ప్రయాణం చేశారు. రద్దీ కారణంగా ఎక్కేటప్పుడు..దిగేటప్పుడు ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. మహిళా కోచ్‌లో ఒకరితో ఒకరు మహిళా ప్రయాణికులు గొడవకు దిగారు. రోజు వారీ ప్రయాణికుల కంటే మూడు నాలుగు రెట్లు ఎక్కువ మంది మెట్రోలో ప్రయాణం చేయడంతో నగరంలోని అన్ని మెట్రో స్టేషన్లలో ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. టికెట్ కోసం క్యూ లైన్లలో బారులు తీరారు. సాధారణంగా హైదరాబాద్ మెట్రో ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. ఇక ఇలా భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో రోడ్డుపై ప్రయాణించడం నరకాన్ని తలపిస్తుంది. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోవడం కంటే మెట్రో రైలులో వెళ్లడమే మేలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇది మంచి నిర్ణయమే కానీ మెట్రో రైళ్లు సరిపోని పరిస్థితి నెలకొంది. సాధారణంగా హైదరాబాద్ మెటో రైళ్లు ప్రతి 5 నిమిషాలకు వస్తాయి. రద్దీ పెరిగినప్పుడు 2 రైళ్ల తర్వాత, 3వ రైలును 3 నిమిషాల్లో విడుదల చేస్తారు. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో రానురాను మెట్రో ప్రయాణం బాగా పెరిగింది. దీంతో రైళ్లు ముందుగానే వస్తున్నా సరిపోవడం లేదు. ఒక్కో రైలు వస్తే ప్లాట్‌ఫారమ్ దగ్గర 2 రైళ్లకు సరిపడా మంది ఉంటున్నారు.మెట్రో టైమింగ్స్ పెంచాలని, ప్రతి 3 నిమిషాలకు ఒక రైలు వచ్చేలా చేయాలని, ప్రతి రైలుకు మూడు కోచ్‌లు కాకుండా ఆరు కోచ్‌లతో నడపాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మెట్రోరైళ్ల సంఖ్యను పెంచితే ప్రయాణికులకు మేలు జరుగుతుంది.

### జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఆమ్రపాలికి పూర్తి బాధ్యతలు



**హైదరాబాద్, ఆగస్టు 20,ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పూర్తిస్థాయిలో నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా ఉన్న అమ్రపాలి ప్రస్తుతం జిహెచ్ఎంసి కమిషనర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరిస్తున్నారు. మూసీనది అభివృద్ధి సంస్థ ,హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీగా ఆమె ఇప్పటివరకు అదనపు బాధ్యతలల్లో ఉన్నారు. తాజాగా మూసీ అభివృద్ధి సంస్థ ఎండీగా పురపాలశాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్‌కు అదనపు బాధ్యతలు కేటాయించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించగా హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కోట శ్రీవాత్సవను ప్రభుత్వం నియమించింది. అలాగే హైదరాబాద్ జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధకిఆరి మయాంక్ మిత్తల్ నియమితులయ్యారు. దీంతో అమ్రపాలి జిహెచ్ఎంసి కమిషనర్‌గా పూర్తిస్థాయిలో కొనసాగనున్నారు.

### జలమండలి ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్‌గా మయాంక్ మిట్టల్

**హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** జలమండలి ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్‌గా మయాండ్ మిట్టల్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. సుంకిశాల ఘటననేపథ్యంలో ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ సత్యనారాయణను బదిలీ చేసింది. ఈ స్థానం ఖాళీ కావడంతో నారాయణపేటలో అదనపు కలెక్టర్‌గా ఉన్న మయాంక్ మిట్టల్‌ను జలమండలి ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

### వినాయక మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలి : ఎసిపి సర్దార్‌సింగ్

**బేగంపేట, ఆగస్టు 20,ప్రభాతవార్త :** వినాయక మండపాల వద్ద నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహంకాళీ ఏసీపీ సర్ధార్ సింగ్ అన్నారు. మంగళవారం విశ్వకర్మభవన్ ఫంక్షన్ హాలులో మహం కాళీ పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సర్ధార్‌సింగ్ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రమాదాల నివా రణ కోసం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇన్స్ పెక్టర్ పరుశు రాం మాట్లాడుతూ పోలీసులు జారీ చేసిన సూచనలు నిర్వహకులు తప్పక పాటించాలన్నారు. అలాగే మండపాల వద్ద పోలీసు,అత్యవసర నెంబర్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వస్తువులు గుర్తించినట్లైతే వెంటనే సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. అలాగే డీజేలకు అనుమతి లేద న్నారు. సౌండ్ బాక్సు లను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. శాంతియుత వాతావరణంలో వేడుకలు జరిగేలా నిర్వహకులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో గణేష్ మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.

# భాగ్యనగరంలో భారీ వర్షం

* లోతట్టు ప్రాంతాలు జలమయం
* నీటి ఉధృతికి కొట్టుకుపోయిన వ్యక్తి మృతి
* కొట్టుకుపోయిన బైకులు, కార్లు
* పంజాగుట్ట సుఖ్‌నివాస్ అపార్ట్‌మెంట్ వద్ద పిడుగుపడి ధ్వంసమైన కారు
* పాత బస్తీలో పలు ప్రాంతాల్లో నాలాలు పొంగి ఇళ్లల్లోకి చేరిన వరద నీరు.
* తీవ్ర ఇబ్బందులకు గురైన ప్రజలు





**బేగంపేట ఆగస్టు 20, ప్రభాతవార్త :** భారీ వర్షం కురిసిందంటే చాలు భాగ్యనగరం చిగురు టాకులా వణికిపోతుంది. ప్రధాన రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి.కొన్నిప్రాంతాల్లో రోడ్లపైన రెండున్నర అడుగుల మేర నీరు నిల్చిపోయి వాహ నాల రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారుతుంది. దీనికితోడు లోతట్టు ప్రాంతాల ప్రజలు, నాలా పరివాహక ప్రాంతాల ప్రజల పరిస్థితి మరింత అధ్వానంగా మారుతుంది. ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గడచిన రెండు రోజులుగా హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు మరోసారి నగరం అతలాకుతలమైంది. పలు ప్రాంతాల్లో సగటున 10 సెం.మీల వర్ష పాతం నమోదైంది. హైదరాబాద్ నగరానికి వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావొద్దంటూ అధికారులు హెచ్చరించారు.వర్షం కురుస్తున్న సమయంలో పార్శిగుట్ట వినోభా కాలనీకి చెందిన విజయ్(43) ఇంటి నుంచి బయటకు వచ్చి వరద నీటిలో కొట్టుకుపోయాడు. అతడు రోజువారీ కూలీగా స్థానికులు అనుమానిస్తున్నారు. పంజాగుట్టలోని సుఖ్‌నివాస్ అపార్ట్‌మెంట్ వద్ద షెడ్డుపైన పిడుగు పడటంతో కారు ధ్వంసమైంది. ఎల్‌బి స్టేడియం ప్రహారీ గోడ కూలిపోయింది. బషీర్‌బాగ్ సీసీఎస్ పాత కార్యాలయానికి ఆనుకొని ఉన్న గోడ కూలడంతో అక్కడే పార్కుచేసిన పోలీసు వాహనాలు ధ్వంసమయ్యాయి.లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. పాతబస్తీ చాంద్రాయణగుట్ట, బండ్లగూడా మధ్య రోడ్లపై భారీగా వర్షపు నీరు నిల్చిపోవడంతో పలు వాహనాలు రోడ్డు మధ్యలో నిల్చిపోయాయి. భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. రాంగనగర్‌లో ఓ ద్విచక్ర వాహనదారుడు నీటి ఉధృతిలో ప్రయాణించే సాహసంచేసి వరదలో కొట్టుకుపోయాడు. సుమారు 8 అడుగుల ఎత్తువరకు వరద నీరు రావడంతో రెండు కార్లు, ద్విచక్ర వాహనాలు వరదనీటిలో కొట్టుకుపోయాయి. మంగళవారం తెల్లవారు జామున గం 5.30 నిల నుంచి వర్షం కురవడంతో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి వెనుక వైపు నుంచి భారీ వరద నీరు వచ్చి చేరింది. దీంతో బాపూజీ నగర్, రాంనగర్, వినోభా కాలనీ, గంగపుత్రకాలనీ తదితర లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. పార్శిగుట్ట వినోభా కాలనీలో ఉంటున్న ఒక వ్యక్తి వరద వస్తున్న సమయంలో బయటకు వచ్చాడని, ఆ వరద నీటిలో కొట్టుకు పోయాడని స్థానికులు తెలియజేసారు. గతంలో 20ఏళ్ల క్రితం కూడా ఇదేవిధంగా వరద నీటి ప్రవాహం వచ్చిం దని వారు గుర్తు చేసారు. వరద నీరు వెళ్లడానికి సులువుగా మార్గాలు లేని కారణంగానే 10 అడుగుల మేర వరద నీటి ఉధృతి ప్రవాహిస్తుందని స్థానికులు ఆరోపించారు. నగరంలో మురుగు వరద నీటి వ్యవస్థను ప్రతి వర్షా కాలంలో మెరుగు పర్చు తామంటూ అధికారులు ఒక వైపు పేర్కొంటుండగా అది ఆచరణలో అమలు కాక పోతుండటంతోనే ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు జంట నగరాలలో ఉన్న మురుగు, వరదనీటి వ్యవస్థను ఆధునీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతిఏటా వర్షాకాలంలో మురుగు నీటి కాల్వల్లో పూడికతీత పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా పనులలో పారదర్శకత లోపించడంవల్లే ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కనీసం ప్రధాన రోడ్లపై నీరు నిల్చి ఉండకుండా చూడటంలో అధికారులు ఘోరంగా వైఫల్యం చెందుతున్నారన్న ఆరోపణలున్నాయి. వర్షా కాలంలో ముందస్తు జాగ్రత్తలపై నిర్వహిస్తున్న సమావేశాలు సైతం మొక్కుబడిగా మారుతున్నా యన్న విమర్శలున్నాయి. ఇదిలా ఉండగా కొన్ని ప్రాంతాల్లో వరద నీటి కోసం నిర్మించిన లైన్లలో స్థానిక అధికారులు డ్రైనేజీ లైన్లను కలుపుతుండ టంతో వర్షం కురిసిన సమయంలో ఇలాంటి సమ స్యలు ఉత్పన్నమవుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.బేగంపేట నుంచి ఫతేనగర్ మీదుగా బల్కంపేట, కూకట్‌పల్లి, సనత్‌నగర్‌ల వైపు వెళ్లే మార్గంలో ఉన్న అండర్ పాస్‌లో భారీఎత్తున వరద నీరు చేరడంతో ఉదయం సమయంలో ఆ మార్గం గుండా వాహనాల రాకపోకలను నిషేదించారు. మరోమార్గంవైపు వాహనాలను మళ్లించారు. ఆ తరువాత జీహెచ్ఎంసీ అధికారులు ఆ ప్రాంతానికి చేరుకుని నీటిని మళ్లించడంతో ఆ మార్గంలో యధావిధంగా వాహనాల రాకపోకలు సాగాయి. నగరం నడిబొడ్డున ఉన్న బేగంపేట బ్రాహ్మణవాడీ, అల్లంతోట బాయి, మయూరిమార్గ్, చికోటి గార్డెన్, ప్రకాష్‌నగర్, ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లు కూకట్‌పల్లి నాలా పరివాహక ప్రాంతం కావడంతో నాలాలో నీటి ఉధృతి పెరిగిందంటే చాలు ఇళ్ల నుంచి నాలాలోకి వేసిన పైపులైన్ల ద్వారా నాలా నీరు రిటన్ వచ్చి ఇళ్లలోకి చేరు తుంది. బ్రాహ్మణవాడీ లైన్ నెంబర్ 1లో నీటి ప్రవాహానికి ఓ గోడ అడ్డుగా మారడంతో ఆ లైన్ లో నివాసం ఉండే వారి ఇళ్లు నీట మునిగిపో తున్నాయి.ఇళ్లలో నుంచి వారు బయటకు రాలేని పరిస్థితి నెలకొంటుంది.ఈ సమస్యను ఎన్ని సార్లు అధికారులకు విన్న వించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.వడ్డెర బస్తీతో పాటు నాలాకు ఆనుకుని ఉన్న బ్రాహ్మణవాడీ 9 లైన్లలోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంటుందని స్థానికులు వాపోతున్నారు.

**బేగంపేట మార్గంలో తప్పని ట్రాఫిక్ తిప్పలు...**

బేగంపేట అంటేనే ప్రతి వాహన దారుడికి తక్కున గుర్తుకు వచ్చేది ట్రాఫిక్ జాం, సికింద్రాబాద్ హైదరాబాద్‌ను కలిపే ప్రధాన రహదారి బేగంపేట అటు మినిస్టర్ రోడ్డు మీదుగా ట్యాంకు బండ్, నెక్లెస్ రోడ్డుకు చేరుకోవచ్చు. ముఖ్యంగా బేగంపేట విమానాశ్రయం నుంచి ముఖ్యమంత్రి, గవర్నర్, ఇతర రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు తదితరులు ప్రయాణించే మార్గం. వివి ఐపీలు వస్తున్నారంటే చాలు ఈ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి. వారు వచ్చిన సమయంలో వాహనాలను నిలిపివేస్తుంటారు. నిమిషానికి పదుల సంఖ్యలో వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. అలాంటిది విఐపీల రాక పోకల సమయంలో వాహనాలను నిలిపివేస్తే కొద్ది సేపటికే అటు పంజాగుట్ట గ్రీన్‌ల్యాండ్స్ జంక్షన్, ఇటు ఫతేనగర్ రోడ్డు,అటు సికింద్రాబాద్ వరకు వాపనాలు నిల్చిపోతుంటాయి. ఉదయం, సాయంత్రం ఈ మార్గంలో చాలా రద్దీగా వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వర్షాకాలంలో విఐపీ మూవ్‌మెంట్ ఇక బంపర్ టూ బంపర్ ట్రాఫిక్ నడుస్తుంది. అయితే రసూల్‌పురా జంక్షన్ నుంచి ద్విచక్ర వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మయూరి మార్గ్‌కు చేరుకోవచ్చు.మధ్యలో నల్లీ శిల్క్స్ గల్లీ. ప్యాంటలూన్స్ గల్లీల నుంచి కూడా ప్రధాన రోడ్డు కు చేరుకోవచ్చు.అయితే ట్రాఫిక్ అధికారులకు ఈ సమస్యపై సరైన అవ గాహన లేకపోవడంతో ప్రధాన రోడ్డుపైన ట్రాఫిక్ బారీగా నిల్చిపోయి ట్రాఫిక్ జాంకు కారణ మవుతుంది.

**మరో రెండు రోజుల పాటు వర్షాలు...**

హైదరాబాద్ నగరంలో మరో రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని బేగంపేట వాతావరణశాఖ అధికారులు తెలియజేసారు. నార్త్ ఇంటీరియర్ కర్నాటక నుంచి కొమిరిన్ వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతుంది. దీని ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.గడచిన 24 గంటల్లో అత్యధికంగా యూసఫ్‌గూడా 12.5సెం.మీలు, ఉప్పల్ 12.1సెం.మీలు, రాజేంద్రనగర్ 11.9సెం.మీలు సరూర్‌నగర్‌లో11 సెం.మీల వర్షపాతం,హకీంపేట 10సెం.మీలు, షేక్‌పేట 9సెం.మీ. మేడ్చల్ 9సెం.మీ. హిమాయత్ నగర్ 8సెం.మీలు,షంషాబాద్ 8సెం.మీ, గోల్కొండ 7సెం.మీ.ఛార్మినార్ 7సెం.మీలు వర్షపాతం నమోదైంది.





## ఎసిబి వలలో జల మండలి మేనేజర్

**రూ.30.వేలు లంచం తీసుకుంటూ పట్టుబడి స్ఫూర్తిరెడ్డి**

**నార్సింగి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** నల్లా కనెక్షన్ కోసం రూ.30 వేలు లంచం తీసుకుంటున్న జల మండలి మణికొండ మేనేజర్ స్ఫూర్తిరెడ్డిని మంగళవారం ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విషయం తెలుసుకున్న మణికొండ మున్సిపల్ ప్రజలు సంతోషంను వ్యక్తం చేస్తున్నారు. సదరు అధికారిణిని ఏసీబీకి పట్టించిన ఉపేంద్రనాథ్‌రెడ్డి ధైర్యాన్ని స్థానికులు మెచ్చుకుంటున్నారు. అవినీతిపట్ల ఎవరో ఒకరు ముందుకు వచ్చి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తేనే అధికారులు లంచాలకు పోకుండా విధులు నిర్వహిస్తారని స్థానికులు పేర్కొంటున్నారు. వివరాలలోకి వెళితే... మణికొండ మున్సిపల్ నెక్నాంపూర్ గ్రామం వెంకటేశ్వర కాలనీకి చెందిన ఉపేంద్రనాథ్‌రెడ్డి తన ఇంటికి నూతన నల్లా కనెక్షన్ కావాలని మణికొండ జల మండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డిని కలిశారు. కానీ ఆమె కాలయాపన చేసింది. తన అసిస్టెంట్ ద్వారా లంచం కావాలని ఉపేంద్రనాథ్‌రెడ్డిని అడిగించింది. రూ.30.వేల లంచం తీసుకొని నల్లా కనెక్షన్ ఇచ్చేందుకు మేనేజర్ స్ఫూర్తిరెడ్డి అంగీకరించింది. దీంతో ఎలాగైనా ఈ అవినీతి అధికారిని ఏసీబీ అధికారులకు పట్టించాలని భావించిన ఉపేంద్రనాథ్‌రెడ్డి ఏసీబీ అధికారులను సంప్రదించి తన వద్ద ఉన్న ఆధారాలను చూపించాడు. దీంతో ఏసీబీ అధికారులు రంగులో ముంచిన రూ.30.వేలను ఉపేంద్రనాథ్‌రెడ్డికి అందజేసి మేనేజర్‌కు ఇవ్వాలని సూచించారు. అధికారుల సూచనల మేరకు మంగళవారం ఉపేంద్రనాథ్‌రెడ్డి డబ్బులు ఇస్తానని స్ఫూర్తిరెడ్డికి ఫోన్ చేయగా తన అసిస్టెంట్ నవీన్‌గౌడ్‌కు ఇవ్వాలని సూచించింది. నవీన్‌గౌడ్ రూ.30.వేలను తీసుకొని మేనేజర్‌కు ఇచ్చాడు. వెంటనే ఏసీబీ అధికారులు వీరిని చుట్టుముట్టి నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరి ఇద్దరి చేతివేలి ముద్రలు ఆ డబ్బులపై పడ్డాయి. వీరిద్దరిని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ముందు హాజరు పరిచ్చారు. పని చేసేందుకు ఏ అధికారి అయినా లంచం డిమాండ్ చేస్తే వెంటనే 1064 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.



రూ.30.వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ జల మండలి మణికొండ మేనేజర్ స్ఫూర్తిరెడ్డి

## అక్రమ నిర్మాణాలపై కొరఢా

**- చిత్రపురి కాలనీలో భారీ విల్లాలు నేలమట్టం**

**నార్సింగి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో టౌన్‌ప్లానింగ్ అధికారి సంతోష్‌సింగ్ అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపిస్తున్నారు. గత నెల రోజుల నుంచి అనుమతికి మించి నిర్మించిన శ్లాబులను గ్యాస్ కట్టర్ల సహాయాంతో కూల్చి వేయించారు. నెల రోజుల వ్యవధిలో సుమారు 15.శ్లాబులు కూల్చారు. మంగళవారం ఏకంగా మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలో వెలిసిన విల్లాలను నేలమట్టం చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా ఈ నిర్మాణాలు జరిగాయని, నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదని, చట్టాన్ని ఉల్లంఘించడం వల్లనే సదరు విల్లాలను భారీ జేసీబీలతో కూల్చడం జరిగిందని టిపిఓ వివరించారు. ఈ కూల్చివేతలు చేయవద్దని అనేక మంది ఒత్తిడి తెచ్చారని, ఎక్కడా వెనక్కి తగ్గకుండా నా విధులకు న్యాయం చేశానని టిపిఓ సంతోష్‌సింగ్ స్పష్టం చేశారు. టౌన్‌ప్లానింగ్ నిబందనల మేరకు భవనాలు నిర్మించుకోవాలని, ఉల్లంఘనలకు పాల్పడితే ఊరుకునేది లేదని, భారీ నష్టంను చవి చూస్తారని హెచ్చరించినా వినని వారు మూల్యం చెల్లించుకోక తప్పడం లేదన్నారు. మణికొండలో టిపిఓగా నేను ఉన్నంత వరకు ఎక్కడా అక్రమ నిర్మాణాలకు మద్దతు తెలిపేది లేదని, బిల్డర్లు, పౌరులంతా జాగరూకులై టౌన్‌ప్లానింగ్ నిబంధనలు పాటించాలని, అనుమతి పొందిన మేరకే నిర్మాణాలు చేపట్టాలని టిపిఓ స్పష్టం చేశారు. టిపిఓ చర్యల పట్ల అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారంతా హడలిపోతున్నారు. ఎక్కడా తగ్గడంలేదని, ఎప్పుడు మా నిర్మాణాలు కూలుస్తారోనని భయంభయంతో రోజులు వెల్లదీస్తున్నారు. సామాన్య పౌరులు మాత్రం నిక్కచ్చిగా వ్యవహరించే ఇలాంటి అధికారులు ఉంటేనే అక్రమార్కులలో భయం పుడుతుందని, కొంతైనా తప్పులు చేయకుండా వెనకడుగు వేస్తారని పేర్కొన్నాంటున్నారు. చిత్రపురి కాలనీతో పాటు ఎక్కడ అక్రమ నిర్మాణాలు ఉన్నా నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని టిపిఓ స్పష్టం చేశారు.



చిత్రపురి కాలనీలో విల్లాలను కూల్చి వేస్తున్న దృశ్యం

## పంజగుట్టలో పిడుగు.. దగ్ధమైన కారు

**పంజగుట్ట, ఆగస్టు 20(ప్రభాతవార్త):** నగరంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షానికి తోడు మంగళవారం తెల్లవారు జామున పిడుగు పడడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.పంజగుట్ట కాలనీలోని సుఖ్‌నివాస్ అపార్ట్‌మెంట్ రెయిలింగ్‌పై మంగళవారం ఉదయం పెద్దఎత్తున ఉరుములు, మెరుపులతో పిడుగు పడిందని స్థానికులు తెలిపారు. తెల్లవారే సమయంకావడం, పైగా భారీ వర్షం పడుతుండడంతో అందరూ ఇళ్ళలోనే ఉండిపోయారు. ఒక్కసారిగా పెద్ద శబ్దం అవడంతో ఏం జరిగిందో అర్ధంకాక తీవ్ర భయాందోళనలకు గురయ్యామని అపార్ట్‌మెంట్ వాసులు తెలిపారు. అదృష్టవశాత్తూ ఎవరూ బయట లేకపోవడంతో ఎవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. రెయిలింగ్ పక్కన పార్క్ చేసిన కారు దగ్ధమైంది. కరెంటు వైర్లు పూర్తిగా తెగిపోయాయి.సంఘటనా స్థలానికి వెంటనే అధికారులు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

### వరదనీటిలో కొట్టుకుపోయిన వ్యక్తి మృతి

**ముషీరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఇంటి బయట నిద్రిస్తున్న వ్యక్తి వరదనీటిలో కొట్టుకుపోయి మృతి చెందిన ఘటన ముషీరాబాద్ లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పార్శిగుట్టకు చెందిన విజయ్ (42) వివాహం కాకపోవటంతో సోదరులతో కలసి ఉండేవాడు. సోమవారం రాత్రి ఎప్పటిలాగే ఒంటరిగా ఇంటి బయట అరుగుపై నిద్రిస్తూ ఉండగా ఒక్కసారిగా వరదనీరు రావటంతో విజయ్ కొట్టుకుపోయాడు. వరద నీటిలో ఆశీర్వాద్ అపార్ట్‌మెంట్ వద్ద కారుకు చిక్కుకుని ఉన్న విజయ్‌ను గుర్తించిన స్థానికులు వారాసిగూడ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు విజయ్ మృతదేహాన్ని బయటకు తీశారు. వరద నీటిలో ఊపిరి ఆడక విజయ్ మృతి చెందినట్లు భావిస్తున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విషయం తెలిసిన స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఫోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహా, స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ రవి కుమార్, డిఈ సన్నీ తదితరులు లోతట్టు ప్రాంతాలలో పర్యటించారు.

### యువతిని ఢీకొట్టిన స్కూల్ బస్సు

**అత్తాపూర్ ఆగస్టు 20,ప్రభాతవార్త :** యువతిని స్కూల్ బస్సు ఢీకొట్టిన ఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు వివరాల ప్రకారం...వర్షం పడుతుండడంతో అత్తాపూర్‌కు చెందిన హారిక పిల్లర్ నెంబర్ 130 వద్ద కింద వెయిటింగ్ చేస్తుంది.ఈ క్రమంలో ఒక్కసారిగా ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు యువతిని ఢీకొట్టింది.దీంతో యువతికి తీవ్ర గాయాలు అవ్వడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించారు.



సిఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

**-సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**

**అత్తాపూర్ ఆగస్టు 20,ప్రభాతవార్త :** నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ....నియోజకవర్గంలో గల 5 డివిజన్‌లు,ఒక కార్పొరేషన్ 3 మున్సిపాలిటీలు,ఒక మండలం ఉన్నాయని వారికి వివరించారు.శంషాబాద్ మండలంకు అధిక నిదులు కేటాయిం చాలని శంషాబాద్ మండలంలో 111 జీవో కారణంగా నిధుల లేమితో అభివృద్ధి కుంటుపడిదని ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆదేవిధంగా గండిపేట్ మండలంలో జూనియర్ కాలేజీ లేని కారణంగా విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలకు వెళ్లి ఫీజులు కట్టలేకపోతున్నారని గండిపేట మండలానికి ఒక జూనియర్ కాలేజ్ మంజూరు చేయాలని కోరారు.

### గణేష్ ఉత్సవ కార్యవర్గ సభ్యులు ఎన్నిక..

**నిజాంపేట్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీ గణేష్ ఉత్స వ కమిటీ కార్యవర్గ సమావేశంలో కార్యవర్గ సభ్యులను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉత్స కమిటీ అధ్యక్షులుగా గోవిందరావు, ఉపాధ్యక్షులుగా మహేష్, దేవేందర్, వెంకట్రావు, ప్రధాన కార్యదర్శిగా రాముయాదవ్, కోశాధికారులుగా పితాని శ్రీనివాసరావు, మల్లి కార్జున్, ప్రచార కమిటీ కార్యదర్శిగా కోట కృష్ణారావు, సలహాదారులుగా భవ్య సత్యనారాయణ, మారుతి కుమార్, రమేష్, దాలినాయుడు, గురవయ్య, గణేష్, అశోక్, హరి, లక్ష్మణ్, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, ఉదయ భాస్కర్‌లు ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా సునీల్‌రెడ్డి, మారుతి సాగర్, లింగస్వామి, వెంకట్, జగదీష్ గుప్తా, సుధాకర్‌రెడ్డి, మణెమ్మ, జితయ్య, శ్వేత, పెంటయ్య, సతీష్, కృష్ణ, ప్రశాంత్‌రెడ్డి, ఏబీఎన్ శీను, రవి, రాజ్ కిరణ్‌లను ఎన్నుకోవడం జరిగింది.

### బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వృక్ష రక్షాబంధన్

**బేగంపేట ఆగస్టు 20, ప్రభాతవార్త :** బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం వృక్ష రాఖీబంధన్ వేడుకలు నిర్వహించారు. వృక్షశాస్త్ర విభాగం మరియూ ఇకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులు పర్యావరణ అనుకూలమైన రాఖీలను స్వయంగా తయారు చేసి వాటిని వృక్షాలకు కట్టారు. ఈ సందర్భంగా వృక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు వృక్షాలను కాపాడి పర్యావరణ రక్షణకు తోడ్పడతామంటూ సామూహికంగా ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎం.వసుధ,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.టి.అన్నిషరస్,ఇకోక్లబ్ కన్వీనర్ డా.కె.ఉషారాణి,సభ్యులు స్నేహి, డా.వెంకటేశ్వర్లు, ప్రవీణ, ఇకోక్లబ్ వలంటీర్లు పాల్గొన్నారు.

### ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్



సమస్యను తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, ఆగస్టు 20 ప్రభాతవార్త:** ఉదయం కురిసిన భారీ వర్షానికి నాచారం డివిజన్‌లోని ఇందిరానగర్ బస్తీలోని వర్షపు నీరు నిలిచిపోయాయి. దీంతో విషయం తెలుసుకున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్‌శేఖర్ జీహెచ్ఎంసీ, జలమండలి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరింపజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రెండున్నర కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ట్రంక్‌లైన్‌ను క్లీన్ చేయకపోవడంతో మంపుసమస్య తలెత్తుతుందన్నారు. అధికారులు స్పందించి వెంటనే డీసెల్టింగ్ పనులను చేయించాలని కోరారు. డివిజన్‌లో గతంలో కాకుండా వర్షపు నీరు ఎప్పటికప్పుడు డ్రైనేజీ పైపుల్లోకి వెళ్లేవిదంగా పనులు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయి చంద్రశేఖర్, వర్క్ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

### కోల్‌కతా ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఎపిపిఐ అధ్యక్షులు డాక్టర్ సతీష్ కత్తుల**

**హైదరాబాద్, ఆగస్టు 20,ప్రభాతవార్త:** కోల్‌కతాలో మెడికల్ కాలేజీ విద్యార్థినిపై హత్యాచారానికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ఆఫ్ ఇండియా ఆరిజన్ (ఏపిపిఐ) ప్రెసిడెంట్ డాక్టర్ సతీష్ కత్తుల మంగళవారం ఒప్రకటనలో డిమాండ్ చేశారు. ఈఘటన యావత్‌దేశాన్ని కలచివేసిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవరించాలని, కేసు దర్యాప్తు వేగవంతంచేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆసుపత్రుల్లో డాక్టర్లకు తగినంత భద్రతా చర్యలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈసందర్భంగా ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సతీష్ ఆకాంక్షించారు.

### కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసే వారికి తప్పక గుర్తింపు : ఎమ్మెల్యే ముఠా గోపాల్

**చిక్కడపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:** కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి గాంధీనగర్ డివిజన్‌లో 20 సంవత్సరాలకుపైగా కృషి చేస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్న డివిజన్ పూర్వ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ముఠాగోపాల్ తమ్ముడు ముఠానరేశ్‌కు అభినందన సత్కార కార్యక్రమం మంగళవారం జరిగింది. తాను రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో తనకు వెన్నంటి ఉంటూ పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేసిన వ్యక్తిముఠానరేశ్ అని ప్రశంసించారు. పార్టీకిపూర్వ వైభవం రావడం ఖాయమని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ విషయంలోవివిధ రకాలుగా వస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు.

### వరద ప్రాంతాలలో పర్యటించిన కార్పొరేటర్

**మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంటెస్ట్ ఎమ్మెల్యే, మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదన్ బంజారా కాలనీ, దుర్గానగర్,ఎన్‌టిఆర్ నగర్,శీలం కాలనీ ప్రాంతాలలో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు.వర్షం కారణంగా దెబ్బతిన్న రహదారులు,వర్షం నీరు చేరిన ప్రాంతాలను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళ లోకి చేరిన వర్షం నీటిని బోర్‌లతో బయటకు మళ్లించటం జరిగిందని తెలిపారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్‌స్పెకట్ర్ రాహుల్, భాను,బిజెపి నాయకులు బుచ్చిరెడ్డి,మల్లేష్, బబ్లూ,చందు నాయక్,శేఖర్ రాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.



వరద ప్రాంతాలను సందర్శిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

# దోమల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**ప్రభుత్వ ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు అమర్‌సింగ్‌నాయక్**

**బేగంపేట ఆగస్టు 20,ప్రభాతవార్త :** దోమల నివారణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు డా.అమర్ సింగ్ నాయక్ అన్నారు.ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకొని బేగంపేట లోని సర్ రోనాల్డ్ రోస్ భవనంలో మంగళవారం ,ఎఫైట్ ఎగనెస్ట్ ఫర్ ఈక్విటబుల్ డిసీజెస్,అనే అంశంపై జాతీయ సదస్సు ను నిర్వహించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న డా.అమర్ సింగ్ నాయక్ మాట్లాడుతూ చిన్న దోమల వల్ల కలిగే దుష్పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం వల్లే దోమల వృద్ధి చెందుతున్నాయని,ఆందోళణ వ్యక్తం చేసారు.దోమల ద్వారా వచ్చే వ్యాధులన్నీ నివారించబడేవేనని,అయితే దోమల నిర్మూలన పట్ల సరైన అవగాహన అవసరం అన్నారు.ప్రాణాంతకమైన మలేరియా నిర్మూలన దిశగా సర్ రోనాల్డ్ రాస్ చేసిన పరిశోధనలను ఈ సందర్భంగా గుర్తు చేసారు.ముఖ్య ఎంటమాలజీ డా,రాంబాబు మాట్లాడుతదోమల వృద్ధి జరిగే తీరును తెల్సుకోవడం ద్వారా వాటిని అరికట్టే వీలుంటుదన్నారు.దోమలు ఎక్కడ ఎలా పుడతాయో తెల్సుకోవడం,దోమల బారిన పడకుండా రక్షణ చర్యలు చేపట్టడం తదితర అంశాలు ప్రతి ఒక్కరికి తెల్సి ఉండాలన్నారు.సదస్సు కో కన్వీనర్ సీనియర్ ప్రొఫెసర్ రెడ్యానాయక్,ప్రొఫెసర్ డి.కరుణసాగర్,ఓయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు ప్రొఫెసర్ ఎం.మాధవి రాసిన ఆర్థ్రోపోడ్ బోర్న్ అనే 3వ పుస్తకాన్ని అతిదులు అవిష్కరించారు.అనంతరం ఓయూ ప్రతి నిధులు సర్ రోనాల్డ్ రాస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



అర్హులైన లబ్దిదారులకు వీల్‌చైర్ ఇతర వస్తూవులను అందించిన దృశ్యం

## సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

**చిక్కడపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:** సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ స్త్రీసేవా సమితి, కోవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం మంగళవారం అశోక్‌నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన సముదాయంలో జరిగింది. కోవా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మజ్హర్ హుస్సేన్, సమితి అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శోభాపేరిందేవి, డాక్టర్ డి.హేమలత, సంయుక్త కార్యదర్శి నీలం సంధ్య, సద్యశ్రీ, పద్మ, సలహాదారు శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తీవ్ర కండరాల క్షీణత వ్యాధి బాధితుల సంఘం ప్రతినిధి యాదగిరి, అధ్యక్షుడు కత్తులబాలు సహకారంతో వ్యాధి బాధితులకు సహాయం అందించారు. సీనియర్స్ సర్వింగ్ సీనియర్స్ అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి సౌజన్యంతో లబ్దిదారుడు ఖజాకు వీల్‌చైర్, రమేశ్ యాదవ్ (విజయవాడ)కు ఆయుష ఉన్నత ఉద్యోగి జానకీ సహకారంతో రూ.5వేలు నగదును అందించారు. అదే విధంగా శంకర్‌రావు వెన్నెముక బాధితుడు మధుసూదన్‌కు రూ.1500, రమేశ్‌యాదవ్ మాతృమూర్తి పద్మకు చీరను అందించారు. పవిత్ర శ్రావనహాసాన్ని పురస్కరించకుని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తులసిమొక్కలను అందించారు.

## వివేకానందనగర్ కాలనీ సంక్షేమ సంఘం

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 20, ప్రభాతవార్త :** సంక్షేమ సంఘాల కమిటి ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు వారధిగా గెలవాలని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం అల్లాపూర్ డివిజన్ పరిధి లోని శ్రీవివేకానందనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా బొల్లు శ్రీనువాసరావు, కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, డివిజన్ కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే శాలువతో కమిటి అధ్యక్షులుని సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు.కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో మానిఫెస్టోలో ప్రథమంగా చెప్పిన కమ్యూనిటీ హాల్ కాలనీ ప్రజల శుభకార్యాలు చేసుకోవడం కోసం భవిష్యత్తులో ప్రజలకు అవసరాలకు వాడుకునే విధంగా కమ్యూనిటీ హాల్‌ను అందజేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న యూసుఫ్‌నగర్ హిందు స్మశానవాటికను త్వరలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బొల్లు శ్రీనువాసరావు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, తుంగం శ్రీనువాసరావు, రోనంకి జగన్నాథం, గుత్తికొండ రామకృష్ణ, కాయితీ యాదవరెడ్డి, దేవరింటి మస్తాన్‌రెడ్డి, పులిగోళ్ళ శ్రీనువాసయాదవ్, బంగారు ప్రసన్న, ప్రసన్నాంజనేయులు, సూరిబాబు, రోషయ్య, కార్యవర్గ సభ్యులు తదిరతులు పాల్గొన్నారు.

## రాజీవ్ క్రీడోత్సవాల్లో సత్యసాయి విద్యార్థినికి బహుమతి




విద్యార్థినికి చెక్ అందజేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, వి.హెచ్ తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా మాజీ ఎంపి వి.హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్‌గాంధీ క్రీడోత్స వాల్లో రామంతాపూర్‌కు చెందిన సత్యసాయి విద్యానికేతన్ విద్యార్థినికి సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రూ.12వేల చెక్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గడ్డం వెంకటసాయి, వైస్ ప్రిన్సిపల్ వెంకటేష్, శివారెడ్డి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన క్రీడోత్స వాలలో తమ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని మనస్విని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు, క్రీడలలో కూడా తగు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మేయర్ విజయలక్ష్మి, సలహ నిర్వహకులు శంభుల శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు

**జోనల్ కమిషనర్ హేమంత్**

**ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్‌లో దోమల నివారణపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్ పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఉప్పల్ చౌరస్తాలో దోమల నివారణకు అవగాహన కల్పించేందుకు డిసి అంజనేయులు, ఎంటమాలజీ ఎఇ నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎయిర్ బెలూన్‌ను ఆయన అవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మాట్లాడుతూ దోమల నివారణ కోసం ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తాచెదారం లేకుండా చూడాలని, పాడైన వస్తువులు తొలగించాలని, మురుగునీరు నిల్వ ఉంచకుండా చూడాలని కోరారు. ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా దోమల వల్ల వ్యాపించే రోగాలు అరికట్టవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఎఇ నరేష్‌రెడ్డి, పలువురు ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.




దోమల నివారణ ర్యాలీలో పాల్గొన్న జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్ పాటిల్, డిసి అంజనేయులు తదితరులు

## వర్షాల వల్ల ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి : జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి

**హైదరాబాద్, ఆగస్టు 20,ప్రభాతవార్త:** రహదారులపై నీరు నిలవడం వల్ల ప్రమాదాలు జరగకుండా క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాటా అధికారులను ఆదేశించారు. ఈమేరకు మంగళవారం ఉదయం అడిషనల్, జోనల్ కమిషనర్లతో ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మంగళవారం ఉదయం కురిసిన బారీవర్షాలకు నీరు నిలిచిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలన్నారు. వర్షపునీరు నిల్వకుండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రధాన రహదారిపై ప్రాజెక్ట్ సైట్ వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులపై మరమ్మత్తులు చేస్తున్న స్థలం వద్ద ప్రమాదం సంభవించకుండా భద్రతా చర్యల్లో భాగంగా బ్యారికేడ్ల ,హెచ్చరిక బోర్డులతో పాటు రాత్రి సమయంలో లైటింగ్ ఏరానపటు చేయాలని అధికారులను ఆదేశించారు. బహుళ అంతస్తుల నిర్మాణాలు, నాలాలు, నీటి వనరుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఏదైనా సహాయం కావాలంటే జిహెచ్ఎంసి హెడ్ఆఫీసు లోని హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చునని కమిషనర్ పేర్కొన్నారు.

## ప్రపంచ ఆర్యవైశ్య మహాసభకు ఏర్పాట్లు

**-చైర్మన్ కౌటికె విఠల్**

**చిక్కడపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:** ప్రపంచ ఆర్యవైశ్యమహాసభ గ్లోబల్ కన్వెన్షన్ మీడియా కమిటీ చైర్మన్ కౌటికె విఠల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ ఆర్యవైశ్యమహాసభకు 20 రాష్ట్రాలలో విభాగాలున్నాయని, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నాయని. ప్రపంచవ్యాప్తంగా 55దేశాలలో విభాగాలు పనిచేస్తున్నాయని వివరించారు. మహాసభ తరపున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని అబుదాబిలో సెప్టెంబరు 15న భారీఎత్తున ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు వివరించారు. తనను నియమించినందుకు మహాసభ అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ, చైర్మన్ టిజి.వెంకటేశ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు ఎంతో నమ్మకాన్ని నిలిపి గ్లోబల్ కన్వెన్షన్-2024 మీడియా కమిటీ చైర్మన్‌గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. కాగా ప్రస్తుతం కౌటికె విఠల్ చీఫ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ సలహాదారుగా ఉన్నారు.

## ఉప్పల్ సర్కిల్‌లో భారీ వర్షానికి కాలనీలు జలమయం..!

**ఇళ్లలోకి చేరిన వర్షం నీరు : అధికారుల చర్యలు**



శేషసాయినగర్ కాలనీలో భారీ వర్షానికి రోడ్లపై వర్షం నీరు దృశ్యం

**ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** నగరంలో మంగళవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలో జలమయం అయ్యాయి. ఉప్పల్ మల్లికార్జుననగర్, శేషసాయినగర్, కల్యాణపురి, శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో రోడ్లున్ని జలమయం అయ్యాయి. ఉదయం ఒక్కసారిగా కురిసిన వర్షానికి రామంతాపూర్ కెసిఆర్‌నగర్ ప్రధాన రహదారిలో రోడ్లపై వర్షం నీరు నిలిచిపోయింది. దీంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. సర్కిల్ పరిధిలోని పలు కాలనీలో అధికారులు సకాలంలో నాలాలు పూడికతీయకపోవడంతో నాలాలు పొంగి వర్షం నీరు రోడ్లపైకి చేరింది. ఉప్పల్ మల్లికార్జుననగర్ కాలనీలో నాచారం నుంచి వస్తున్న నాలా పలు చోట్ల ఆక్రమణలకు గురైంది. దీంతోపాటు నాలాలు కూడా పూడిక తీయకపోవడంతో మంగళవారం ఉదయం కురిసిన వర్షానికి నీరు పొంగి రోడ్లపైకి చేరింది. డిసి అంజనేయులు, మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్ ఆధ్వర్యంలో పలు కాలనీలలో పలు బృందాలు పర్యటించి వర్షం నీరు తొలగించే పనులు చేపట్టారు. రామంతాపూర్ చిన్న చెరువులోకి వర్షానికి నీరు భారీగా చేరి కిందకు ప్రవహిస్తోంది. చెరువు తూము గుండా నీటిని బయటకు వదిలివేస్తున్నారు. రామంతాపూర్ పెద్ద చెరువులోకి కూడా వర్షానికి నీరు వచ్చి చేరింది. చిలుకానగర్ గుట్ట పరిసర ప్రాంతాల్లో వర్షానికి రోడ్లని కొట్టుకుని పోయాయి. అధికారులు పలు ప్రాంతాల్లో పర్యటించి గుంతల రోడ్లలో మట్టి పోయించారు.

## ఉప్పల్ హనుమాన్ కాలనీలో ఎల్లమ్మ కల్యాణోత్సవం

**ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ హనుమాన్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నేత కోమటిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ కల్యాణోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కాలనీలో ప్రజలకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గంటా రవీందర్‌రెడ్డి, నవీన్‌గౌడ్, పార్టీ నేతలు సల్ల ప్రభాకర్‌రెడ్డి, గొరిగె మహేష్, ప్రశాంత్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన వాటర్‌మన్ కుటుంబానికి ఆర్థిక సాయం

**సరూర్‌నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** అనారోగ్యంతో మృతి చెందిన మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాటర్‌మన్ మల్లయ్య కుటుంబానికి స్థానిక బాలాజీనగర్ కాలనీవాసులు అండగా నిలిచి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. కాలనీకి మంచి నీటి సరఫరా చేస్తూ స్థానికుల అభిమానం పొందిన మల్లయ్య మృతి చెందడంతో స్పందించిన కాలనీవాసులు చందాలు వేసుకొని జమ చేసిన రూ.20 వేలను కాలనీ అధ్యక్షుడు మధుసూదన్‌రావు చేతుల మీదుగా మల్లయ్య కుమారునికి అందజేశారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనాధలకు అన్నదానం

**సరూర్‌నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** హైదరాబాద్ శివార్లలోని నాదర్‌గుల్‌లోనున్న మాతృదేవోభవ అనాధాశ్రమంలో మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని అనాధల మధ్య ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పార్టీ నాయకులతో కలిసి అనాధల మధ్య కేకు కట్ చేశారు. అనంతరం ఆయన అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, మర్రి హన్మంత్‌రెడ్డి, కందాడి శ్రీరాంరెడ్డి, బంగారు బాబు, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, పుట్టగళ్ళ జగన్, పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, గట్టు బాలకృష్ణ, అమృతానాయుడు, గుడ్ల శ్రీనివాస్, గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, సుభాన్ యాదవ్, పలువురు పాల్గొన్నారు.



రాజీవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ దంపతులు

## రాజీవ్‌గాంధీకి ఘన నివాళులు

**తార్నాక, ఆగస్టు 20 ప్రభాతవార్త:** దేశప్రగతికి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ కృషి చేశారని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం డిప్యూటీ మేయర్ కార్యాలయంలో రాజీవ్ చిత్రపటానికి వారు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ టెక్నాలజీని రాజీవ్ విస్తృతం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బోరబండలో...**



రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 20, ప్రభాతవార్త :** దేశ ప్రధానిగా రాజీవ్‌గాంధీ ఎనలేని సేవలు చేశారని గ్రేటర్ మాజీ ఉపమేయర్ బోరబండ కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్ అన్నారు.మంగళవారం బోరబండ బస్టాండు వద్ద భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా బోరబండ బస్టాండు వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వినాయకరావునగర్ బస్తీ యూత్ అధ్యక్షులు లకన్ నాయక్, శంకర్, దేవేందర్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, రామకృష్ణ, టిల్లు, భాగ్య, మహేశ్వరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**పేటబషీరాబాద్‌లో...**

**పేట్‌బషీరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** దివంగత భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతిని పురష్కరించుకుని మంగళవారం గాంధీ భవన్‌లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు అహుజా జేమ్స్, బి.రంగయ్య పాల్గొని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**చార్మినార్ ప్రాంతంలో...**



రాజీవ్‌గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి చైర్మన్ జి.నిరంజన్ ఆధ్వర్యంలో మంగళవారం చార్మినార్ వద్ద దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.సమితి చైర్మన్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జి.నిరంజన్ కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగురు వేశారు.నిరంజన్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి.నిరంజన్ మాట్లాడుతూ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వల్లనే భారత దేశంలో టెక్నాలజీ విప్లవం వచ్చిందని, యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కుతో పాటు ఎన్నో సంస్కరణాలను రాజీవ్ గాంధీ తీసుకు వచ్చారని కొనియాడారు.చార్మినార్ వద్ద ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్య లాల్,బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పులిపాటి రాహుల్ కాంగ్రెస్ నాయకులు ముజీబుల్లా షరీఫ్,వాదూద్,జి.దినేష్,ఓం.ప్రకాష్ శర్మ,సయ్యద్ షా ముజాహిద్ హుస్సేనీ,మూసా కాశిం,శ్యామ్ రావ్ ముదిరాజ్,అబేద్ అలీ,కృష్ణ కుమార్,జుబేర్ ,బారితో పాటు పలువురు పాల్గొన్నారు.

**ఉప్పల్‌లో...**



రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా మంగళవారం రామంతాపూర్‌లో పలువురు పార్టీ నేతలు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టిపిసిసి ప్రతినిధి ఎం.డి.తౌఫిక్, సీనియర్ నేతలు కంది ఆగిరెడ్డి, తవిడబోయిన గిరిబాబు, సి.రఘుపతిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.రఫీక్, మురళీగౌడ్, ఉపేందర్‌రెడ్డి, బజారు జగన్‌గౌడ్, గణేష్‌నాయక్, పి.నాగరాజు, బొట్టు రాజేష్, లుకాస్, జిల్లా యూత్ అధ్యక్షుడు కంది శ్రవణ్‌రెడ్డి, అకారపు అరుణ్, లింగంపల్లి రామ కృష్ణ పలువురు డివిజన్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు స్వర్గీయ రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని, దేశంలో పలు సంస్కరణలు చేపట్టి రాజీవ్‌గాంధీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని వారు కొనియాడారు. రాజీవ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా సాయిబాబా విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన

**ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** హబ్సిగూడ రవీంద్రనగర్‌లోని శ్రీ సంతోషి మాత, సాయిబాబా ఆలయంలో వెండి ఊయలలో నిద్రిస్తున్న సాయిబాబా విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయకమిటి చైర్మన్ ఎం.ఎల్.కాంతారెడ్డి, సలహాదారుడు డా.వర్రె వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ డా.యం.రాజ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులు ఐ.సునీల్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. నగరంలో ఎక్కడా లేని విధంగా హబ్సిగూడలో నిద్రిస్తున్న సాయిబాబా విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటి నేతలు తెలిపారు. 1994లో స్థాపించిన సాయిబాబా ఆలయంలో శ్రీ సంతోషిమాత, సాయిబాబు ఆలయం కొలువుదీరిందని, కింద భాగంలో ఆలయంలో శివుడు,నందీశ్వరుడు, అభయాంజనేయస్వామి, సుబ్రహ్మణ్యం స్వామి, దశావతారాలు, వినాయకుడు ఉన్నాడని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సాయిబాబా విగ్రహం పక్కనే వెండి ఊయలలో పడుకున్న సాయిబాబా విగ్రహన్ని ఏర్పాటు చేస్తున్నామని, రూ.15లక్షల వ్యయంతో సుమారు 900 కిలోల పాల రాయి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సోమవారం ఆలయంలో హోమం, అన్నదానం నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగి ఈ వేడుకల్లో భక్తులు పాల్గొన్నారు.



మల్లన్నకు పట్టువస్త్రాలు సమర్పించిన పాలక మండలి మాజీ సభ్యులు

## కొమురమెల్లి మల్లన్నకు పట్టువస్త్రాలు సమర్పణ

**సంజీవరెడ్డినగర్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం పాలక మండలి మాజీసభ్యులు కొమురమెల్లి మల్లన్నకు పట్టువస్త్రాలు, ఒడిబియ్యం, వెండి రాఖీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి మాజీ సభ్యులు ముచ్చర్ల ఆంజనేయులుయాదవ్, సరాఫ్ సంతోష్, పుష్పలత, యాదగిరిగుప్తా, యాదగిరియాదవ్, రోజారెడ్డి, గౌతమ్ రెడ్డి, ప్రభుగౌడ్, సురేష్‌గౌడ్, కూతురు నరసింహ పాల్గొన్నారు.

## పిడుగు పడిన ప్రాంతాన్ని పరిశీలించిన డిప్యూటీ మేయర్

**నిజాంపేట్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 26వ డివిజన్ మధునగర్‌లో సోమవారం కురిసిన భారీ వర్షం వల్ల ఉదయం 4:30గంటలకు శ్రీ ఉన్నతి హైట్స్ సాయి బాలాజీ రెసిడెన్సీ నందు పిడుగుపడింది. మంగళవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ రాఘవేంద్ర రావుతో కలిసి పరిశీలించారు. అనంతరం డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ ఫోన్ ద్వారా బాచుపల్లి ఎమ్మార్వో పూల్‌సింగ్, నిజాంపేట్ ఎలక్ట్రికల్ ఏఈ రాకేష్‌లకు తెలియజేయగా వారు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి, వారికి తగిన న్యాయం చేస్తామని తెలిపారు.

## అక్టోబర్ 20 నుంచి అయ్యప్ప భక్తులకు అన్నదానం

**నిజాంపేట్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్‌లోని శ్రీనివాస్‌నగర్‌లో కొలువైన శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అక్టోబర్ 20 నుండి డిసెంబర్ 20 వరకు నిత్య అన్నదానం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ పేర్కొంది. ప్రతి సంవత్సరం నిర్వహించే అయ్యప్ప మాలధారణ, పడిపూజలు, స్వామివారి కైంకర్యాల సేవల నిమిత్తమై ఆలయ ప్రాంగణంలో మంగళవారం దేవాలయ కమిటీ సమావేశమైంది. ఆలయ చైర్మన్ కొలను చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్, వైస్‌చైర్మన్ శనిగల ధన్‌రాజ్‌యాదవ్, ప్రధాన అర్చకులు నాగార్జున ఆచార్యుల ఆధ్వర్యంలో కమిటీ సమావేశమై పలు నిర్ణయాలు తీసుకున్నారు. అక్టోబర్ 20 నుండి డిసెంబర్ 20వరకు దేవాలయంలో నిత్య అన్నదానం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాఘవేందర్‌రావు, ఆలయ ట్రెజరర్ ఉంగరాల శ్రీనివాస్‌రావు, గురుస్వామి ఇంద్ర కుమార్‌దేవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరిబాబు, జాయింట్ సెక్రటరీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయంపై ఈఆర్‌ఓ ఆఫీస్ ఎదుట ధర్నా



ధర్నాలో పాల్గొన్న నాయకులు

**పేట్ బషీరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని 8 కాలనీలలో ఆరు నెలలుగా తలెత్తిన విద్యుత్ సరఫరాలో అంతరాయం గురించి మంగళవారం డివిజన్ నాయకులు వెన్నెలగడ్డలోని ఈఆర్‌ఓ ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టారు. ఆరు నెలలుగా సాయిబాబా నగర్ ఫీడర్‌ఛానల్ నుండి సరఫరా జరిగే 8 కాలనీలలో ప్రతిరోజు రెండు గంటల పాటు రాత్రి పగలు తేడా లేకుండా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, ఈ విషయాన్ని అధికారులకు పలుమార్లు వివరించినా వారు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డివిజన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం డీఈ శ్రీనాథ్‌రెడ్డిని కలిసి సమస్య వివరించి త్వరగా పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. శ్రీనాథ్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ నిర్లక్ష్యానికి కారణమైనవారిపై చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. త్వరలో సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్.రెడ్డి కాలనీ ఫేస్1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, బ్యాంక్ కాలనీ అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, న్యూవివేకానందనగర్ మాజీ ప్రెసిడెంట్ సత్తయ్యగౌడ్, ఎల్లాగౌడ్, బలరాం, పరమేష్ నాయి, జ్ఞానేశ్వర్, శంకరయ్య, రవీందర్‌గౌడ్, సత్యారాం, రామాంజనేయులు, సంతోష్, మాజీ అధ్యక్షులు ఎల్లాగౌడ్, డీజే ప్రసాద్, మల్లాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్‌లో సేవింగ్స్ చేస్తే ఎన్నో ప్రయోజనాలు : కొంతం దీపిక



పోస్టల్ ఉద్యోగులకు ప్రశంసపత్రాలను అందజేస్తున్న కొంతం దీపిక

**కంటోన్మెంట్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** పోస్టల్ శాఖలో సేవింగ్స్ చేస్తే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్‌లో పోస్టల్ శాఖ నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (డిసిడిపి) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్, ప్రమాద బీమా పాలసీ వంటి పాలసీలను ఇంటి వద్దకు వచ్చే పోస్ట్‌మెన్‌లతో నమోదు చేయించుకోవాలన్నారు. సేవింగ్స్, బీమా, డిపాజిట్స్ వంటి అంశాలను పోస్టల్ శాఖ నిర్వహిస్తున్న పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పోస్టు మాస్టర్లు నర్మధ, బాలసుబ్రమణ్యం, పద్మ, సాగర్

# భారీ వర్షానికి కూలిన ఎల్‌బి స్టేడియం ప్రహరీ గోడ

### దెబ్బతిన్న పోలీసు వాహనాలు

**సైఫాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** మంగళవారం తెల్లవారు ఝామున కురిసిన భారీ వర్షానికి బషీర్‌బాగ్, ఎల్‌బి స్టేడియం, లిబర్టి, హైదర్‌గూడ, హిమాయత్‌నగర్ ప్రాంతాలలో రోడ్లన్ని జలమయ మయ్యాయి. తీవ్రమైన గాలులు, మెరుపులుతో భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా ఎల్‌బి స్టేడియం ప్రహరీగోడ కూలిపోయింది. బషీర్‌బాగ్‌లోని నగర నేర పరిశోధన విభాగం(సిసిఎస్) పాత కార్యాలయానికి అనుకొని ఉన్న స్కేటింగ్ కోర్టు ప్రహరీగోడ ఒక్కసారిగా కూలిపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. గోడకు అనుకుని ఉన్న భారీ వృక్షం గోడతోసహ ఒరిగి అక్కడే ఉన్న పోలీస్ వాహనాలపైన పడింది. దీంతో ఒక పోలీస్‌వాహనం అద్దాలు పూర్తిగా ధ్వంసమైనాయి. మరో మూడువాహనాలు పాక్షికంగా దెబ్బ తిన్నాయి. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కొత్త సేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో ఘటనా



ఎల్‌బి స్టేడియం గోడ కూలడంతో దెబ్బతిన్న పోలీసు వాహనాలు

స్థలానికి చేరుకున్న జిహెచ్‌ఎంసి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీమ్ ఆ వృక్షాన్ని, గోడ శిధిలాలను తొలగించాయి. అనంతరం యధావిధిగా వాహనాల రాకపోకలు జరిగాయి. ఇదిలా ఉండగా అనేక బస్తీలలో వర్షపు నీరు ప్రవహించడంతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురైనారు. రోడ్లన్ని నీటితో నిండిపోవడంతో వాహనం దారులు, పాదచారులు పలు అవస్థల పాలైనారు.



మహా కుంబాభిషేకంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

## ఘనంగా మహాకుంబాభిషేకం పూజలు

**కంటోన్మెంట్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న చారిత్రాత్మకమైన శ్రీ గణేష్ దేవాలయంలో నిర్వహించిన 200 సంవత్సరాల మహాకుంబాభిషేకంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికి ఆలయ అర్చకులు, దేవదాయ శాఖ అధికారులు స్వామి వారిని దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులు ప్రజపై ఉండాలని, ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఓదెల సత్య నారాయణ, ఈట వినోద్ రెడ్డి, ధర్మకర్తలు సదానంద్ గౌడ్, అశోక్, కాంగ్రెస్ నాయకులు సంతోష్ యాదవ్, భద్రినాథ్ యాదవ్, శ్రీశైలం, తేజ్‌పాల్, ఆర్‌డి.నాగేశ్ యాదవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా ఉండాలి : బోర్డు జాయింట్ సిఈఓ



ప్రతిజ్ఞ చేయిస్తున్న కంటోన్మెంట్ బోర్డు జాయింట్ సిఈఓ పల్లవి

**కంటోన్మెంట్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** మహిళలతో ఎల్లప్పుడు గౌరవంగా ఉంటూ వారి భద్రతను కాపాడేందుకు ప్రతి ఉద్యోగి వారికి అండగా ఉండాలని సికింద్రాబాద్ కంటోన్మెంట్ జాయింట్ సిఈఓ పల్లవి విజయ్‌వన్షీ సూచించారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ వార్డులలో, వర్కుషాప్‌లో, బోర్డు ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో మంగళవారం ప్రమాణం చేయించారు. మహిళల గౌరవాన్ని కాపాడాలని, వారిని అవమానించకూడదని, ఇవ్ టీజింగ్, అసభ్యకరమైన ప్రవర్తనకు వ్యతిరేకంగా నిలబడడం, మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా భద్రత కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. సమనత్వం, సమన్వయాన్ని ప్రోత్సహించడానికి కలిసి పని చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు శానిటరీ సూపరిండెంట్ ఎం.దేవేందర్, ఛీఫ్ ఇంజనీర్ సి.హెచ్.ఉమా శంకర్, ఆకుల మహేందర్, రమణ, విజయ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం సిఎం సహాయ నిధి

### - ముగ్గురు లబ్దిదారులకు రూ.91.వేల చెక్కులు పంపిణీ

**నార్సింగి, ఆగస్టు 20 ప్రభాతవార్త :**

పేదల పాలిట సీఎం సహాయ నిధి వరంగా మారిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామేశ్వరం నర్సిహ్మా, హరిశంకర్‌లు పేర్కొన్నారు. మంగళవారం గండిపేట మండలం కోకాపేట్ గ్రామానికి చెందిన ముంగి నర్సిహ్మారెడ్డికి రూ.45.వేలు, చాకలి మాసయ్యకు రూ.30.వేలు, పట్నం చంద్రయ్యకు రూ.21వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద రోగాలు వచ్చిన పేదలకు సీఎం సహాయ నిధి చాలా ఉపయోగకరంగా మారిందన్నారు. గతంలో పెద్ద జబ్బులు వస్తే పేదలు ప్రాణాలపై ఆశలు వదులుకునే వారని, ఇప్పుడు ఎంత డబ్బులైనా సరే కార్పోరేట్ ఆసుపత్రులకు సీఎం సహాయ నిధి నుంచి చెల్లించడం జరుగుతుందని, దీంతో పేదలు నిర్భయంగా కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లి ప్రాణాలు నిలుపుకుంటున్నారన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సహకారంతో లబ్దిదారులకు సీఎం సహాయ నిధిని ఇప్పించడం జరిగిందని రామేశ్వరం నర్సిహ్మా, హరిశంకర్‌లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలేష్ దూబే, మల్లేష్ యాదవ్, రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీరాఘవేంద్రస్వామికి పూజులు నిర్వహిస్తున్న దిడ్డి రాంబాబు, తదితరులు

## శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** కాచిగూడ డివిజన్‌లోని లింగంపల్లిలోగల శ్రీరాఘవేంద్రస్వామి ఆలయంలో మంగళవారం 353వ ఆరాధన మహోత్సవ సభలు ఘనంగా ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిహెచ్‌ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు పాల్గొని స్వామికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాఘవేంద్రస్వామి ఆలయం బృందాన్ని రాంబాబు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ గరిగంటి రమేష్, భగవాన్, బాలరాజ్ పాల్గొన్నారు.

## బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**సైఫాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** మంగళవారం తెల్లవారు ఝామున కురిసిన భారీ వర్షానికి నగరం మొత్తం తడిసి ముద్దయిందని, ఆనేక రోడ్లు దెబ్బతిన్నాయని, ఇళ్ళలోకి నీరు ప్రవహించిందని ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టాలని జాతీయ భారత లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. ఆనేక లోతట్టు ప్రాంతాలలో నీటితో మునిగి ఉన్నాయని, ఇళ్ళలో నివసిస్తున్న బాధితులను ఆదుకోవాలని కోరారు.

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

**నిజాంపేట్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లను అశోక్ డిజిటల్‌స్టూడియో మైలారం అశోక్‌ను ఘనంగా సన్మానించి, చిరుకానుకను అందజేశారు. ఒక్కొక్కసారి వెయిపదాలు చెప్పలేని ఒక సందేశాన్ని ఒక ఫోటో చెప్పగలదని, కాలగర్భంలో కలిసిన చరిత్రను మన కళ్లముందు సజీవంగా నిలపగలదని, ఎన్నో అమూల్యమైన జ్ఞాపకాలను ఒక ఫోటో ఎప్పటికీ మన కళ్లముందు ఉంచగలదని, అటువంటి అద్భుతమైన ఫోటోలు తీసే ఫోటోగ్రాఫర్లను సన్మానించుకోవడం తమ అదృష్టమని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్‌ఆర్‌ఎస్ రాజు, వై.చెన్నారెడ్డి, కె.సత్యనారాయణ, జగదీశ్, సాగర్, సూరిబాబు పాల్గొన్నారు.

## 'బుర్ఖా' ధరించి 'రీల్స్' చేస్తున్న ఆకతాయి యువకుల అరెస్టు

సైదాబాద్. ఆగస్టు 20 ప్రభాతవార్త: ఆకతాయి యువకులు బుర్ఖా ధరించి ద్విచక్రవాహనాలపై ఫీట్లు చేస్తూ వాటిని సెల్‌ఫోన్లలో రికార్డు చేసి సోషల్ మీడియాలో రీల్స్ పెట్టి చివరకు కటకటలాల పాలయ్యారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రెయిన్ బజార్‌కు చెందిన డానిష్ బుర్ఖా ధరించి రోడ్లపై ద్విచక్రవాహనం నడుపుతూ ఫీట్లు చేస్తూ హంగామా సృష్టిస్తుండగా వెనుక అతని స్నేహితుడు సయూఫ్ కూర్చునేవాడు. వీరి స్నేహితులైన మరో ముగ్గురు మైనర్ యువకులు సెల్‌ఫోన్లలో వీడియా రికార్డు చేస్తూ రీల్స్ చేసే వారు. అయితే ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అవికాస్తా వైరల్‌గా మారి పోలీసుల దృష్టికి చేరాయి. దీంతో వెంటనే స్పందించిన ఐఎస్ సదన్ పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి అయిదుగురు యువకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కూన శ్రీశైలంగౌడ్

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**జీడిమెట్ల, ఆగస్టు 20, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానిగా రాజీవ్‌గాంధీ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, లాయక్, వందరి, బేకు శ్రీనివాస్, శ్రవణ్‌కుమార్, బుచ్చిరెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణాగౌడ్ పాల్గొన్నారు.

**బోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్‌లో...**



రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

**కంటోన్మెంట్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హయాంలోనే దేశంలో ఐటీ, టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద ఉన్న రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి అమరేందర్ రెడ్డి, అరుణ్ యాదవ్, సదానంద్, రాజు, ముఖేశ్, రియాజ్, హరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటి రూపకర్త రాజీవ్ గాంధీ : ఎమ్మెల్యే శ్రీగణేష్



రాజీవ్‌గాంధీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** ఆధునిక ఐటీ రంగం భారత రూపకర్త మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. భారత ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం కంటోన్మెంట్‌లో నిర్వహించిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాజీవ్‌గాంధీ హయాంలోనే ససాంకేతిక రంగంలో అనేక మార్పులు తెచ్చారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్,యువతకు 18 యేండ్లకే ఓటు కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి గోపాల్, శ్యామ్‌సన్ రాజు, సదానంద్‌గౌడ్, బద్రినాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, బల్వంత్ రెడ్డి, అస్రఫ్, జమీల్, నయీం పాల్గొన్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు అరుదైన అవార్డు

**కంటోన్మెంట్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** అటల్ ఇన్నోవేషన్ మిషన్ నీతి అయోగ్ సంస్థ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఏటీఎల్ మారథాన్లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాచారం విద్యార్థులు ఢిల్లీలోని ఎర్రకోటలో ప్రదర్శించిన హైబ్రిడ్ బెలూన్ ప్రాజెక్ట్‌లో డిపిఎస్ విజయం సాధించినందుకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాచారం బ్రాంచ్‌కి ఆహ్వానం దక్కింది. ఈ సందర్భంగా డిపిఎస్ యాజమాన్యం మంగళవారం అభినందించారు. కార్యక్రమంలో చైర్మన్ మల్కా కొమురయ్య, సిఈఓ యశస్వి మల్కా, ప్రిన్సిపాల్ సునీతారావ్ పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC

నిట్ నం. 12/GHMC/MPT/EE/2024-25

పనిపేరు: 6 పనులు. అంచనా మొత్తం/ECV : రూ.144.50 లక్షలు, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 21.08.2024, ఉ.10.30గం. 28.08.2024 ఉ.10.40గం. అధికారి పేరు, చిరునామా : శ్రీ వి.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట సర్కిల్-23, సెల్: 9849906745. తదుపరి వివరాలకు 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట డివిజన్-23.

DIPR.No.3056-PP/CL/Advt/1/2024-25 తేదీ: 20.08.2024

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC

'ఇ' ప్రొక్యూర్‌మెంట్-నిట్ నం.: 18/EE/Div-15/SBZ/GHMC/2024-25, తేదీ: 20.08.2024

పనిపేరు: GHMC-SBZ- సికింద్రాబాద్ జోన్‌లో ఒక సంవత్సరానికి, పనిని బట్టి (2) సంవత్సరాలు పొడిగింపు (32.18 లక్షలు) అద్దెకు మహీంద్రా బొలీరో పిక్ అప్ మేక్సీ ట్రక్ కన్వమైజ్డ్ కుక్కలు పట్టుకొనే వాహనాలు (3) నం.ల ఏర్పాటు. బిడ్ చివరి తేదీ, సమయం: 28.08.2024 మ.2.00గం. వద్ద. శ్రీ ఎస్. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-15, సర్కిల్-15, ముషీరాబాద్, సికిందరాబాద్ జోన్, GHMC, సెల్ నెం: 9704456422. సంబంధిత అధికారి చిరునామా : EE, డివిజన్-15, SBZ, GHMC, అబిడ్స్, GHMC. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-15, SBZ, GHMC.

DIPR.No.3074-PP/CL/Advt/1/2024-25 తేదీ: 20.08.2024



వార్త CLASSIFIEDS వార్త

**LOSS OF PASSPORT**

★ I, Sreeram Gnaneshwari W/o Late Prem Kumar Sreeram, R/o H.No.1-2-607/23/B, Lower Tankbund, New Vivekananda School, New Ambedkar Nagar, Hyderabad. while I am Shifting my House I lost my Original Passport bearing No.T9309152. If Anyone found Plz Cont: 9966933974.

**అర్జెంట్‌గా కావలెను**

★ మెహిదీపట్నం, సరోజినీదేవి హాస్పిటల్ నందు పనిచేయుటకు మగ మనుషులు సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ అర్జెంట్‌గా కావలెను. జీతం: 11,000 + PF, ESI కలదు. ఫోన్: 7780571613.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# సికింద్రాబాద్ కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు



కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు ఇటుక శ్రీ కిషన్ మాదిగ, విజయరావ్ మాదిగ తదితరులు

**కంటోన్మెంట్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** పోలీసుల తోపులాటలో మరణించిన భారతి మాదిగ సంస్మరణ సభలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించినందుకు అప్పటి ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణమాదిగ చేంట్టిన శాంతి యువత ర్యాలీని అడ్డుకొని అక్రమ కేసులు పెట్టిందని కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి ఇటుక కిషన్‌మాదిగ, రాష్ట్ర నాయకులు ఎన్.విజయరావ్‌మాదిగలు ఆరోపించారు. భారతి మాదిగ సంస్మరణ సభపై పెట్టిన కేసుకు మంగళవారం ఎమార్పీఎస్ నేతలు సికింద్రాబాద్ కోర్టులో హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకురాలు జే.పి.లత మాదిగ, మంచిర్యాల్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ, నాయకులు స్వామి, రాజు, నరేశ్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ 80వ జయంతి వేడుకలను నల్లకుంట డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు జి. లక్ష్మణ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరిపారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ మాజీ అధ్యక్షుడు పి. సుబ్రహ్మణ్యం, మురళి, శ్రవణ్, ఎఎన్‌రెడ్డి, గిరి, శరత్‌ముదిరాజ్, మధు,జగన్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE X ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS :: AT : HYDERABAD**
**O.S.NO. 368 OF 2024**

**Between :**
Battula Jyothi Bai and Others
**...Plaintiffs**
**AND**
1. The Thasildar/Mandal Revenue Office, Shaikpet Mandal and Others
2. All Concerned
**...Defendants**

The General Public is hereby informed that, the above named plaintiffs filed the suit for declaring the Plaintiffs Smt. Battula Jyothi Bai, Mr. Battula Ashwanth Nagasai and Ms. Battula Bhoomika Naga Sai as Legal Heirs of the deceased, Mr.Battula Nagaraj and successors & Legal heirs in respect of the Suit Schedule-A and Schedule-B Properties.

If anybody is having any interest or any objections are hereby directed to appear before the Hon'ble court personally on 23rd September, 2024 at 10.30 A.M in the above O.S., otherwise, the subject matter will be adjudicated in your absence, according to law.

**"By Order of the Court"**
**Sd/- Y. NARSIMHA REDDY**
**Advocate**
**(Counsel for Plaintiffs)**
**Malkajgiri, Hyderabad-47, T.S.**
**Cell : # 9177557943**

**IN THE COURT OF THE HON'BLE XI ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S. No. 329 OF 2024**

**Between:**
1. CHICHULA RENUKA
2. CHICHULA ISHIKA
3. CHICHULA ESHAAN VENKATRAM
4. CHICHULA SAROJINI DEVI
...Plaintiffs
**AND**
1. THE MANDAL REVENUE OFFICER (TAHALSIDAR), SERILINGAMPALLY
2. THE MANDAL REVENUE OFFICER (TAHASILDAR) VIKARABAD
3. SUB REGISTRAR OFFICE, SR NAGAR
4. SUB REGISTRAR OFFICE, SERILINGAMPALLY
5. ALL CONCERNED
...Respondents

**PUBLIC NOTICE**

The Respondents and the General Public please take notice that the above named plaintiffs filed O.S.No. 329 of 2024 for Declaration of Legal Heirs of deceased **Late.Chichula Venkata Satya Mukesh** against you before the above said Hon'ble Court. The said case is posted to **02-09-2024** you shall appear before the above court at 10.30 AM on **02-09-2024** either in person or through an Advocate. Otherwise the matter will be heard and decided as per the Law.

**( By the order of the Court )**
**T. V. Ramana,**
**K. Rachana, Neel Kirtan,**
Advocates,
12-1-508/24, Laxminagar Colony, Lalapet, Secunderabad -17.

**IN THE COURT OF THE VII ADDL JUNIOR CIVIL JUDGE, R. R. DISTRICT AT: HAYATHNAGAR**
**O.S NO. 577 OF 2024.**

Between:
**Mrs. Kotha Vijaya Lakshmi & Another ...Plaintiffs**
And
**The Mandal Revenue Officer, Hayath Nagar**
**All concerned ...Defendants**
To
**All concerned**

You all are hereby informed that Plaintiffs in the above suit had filed above suit against the defendants seeking for the relief of declaration legal heirs pertaining to the following Property. The details of the property are House bearing No.4-9-772/P13/NR, On Plot No.13, Northern part, admeasuring 125 Sq.Yards or its equivalent to 104.5 Sq.Mts, having Plinth area of 1000 Sq. Ft, with R.C.C roof, forming part of Survey No.101, Situated at Pavan Giri Colony of Bagh Hayathnagar village, Hayath Nagar Revenue Mandal, Ranga Reedy District. bounded by: NORTH: Plot No.18. SOUTH: Plot No.13 Southern Part, EAST: 25' 'Wide Road, WEST: Plot No.12 which are left by the deceased late Kotha Krishna, who is the Husband of the 1st Plaintiff and Father of the 2nd & 3rd Plaintiffs in the above suit and Suit is stood posted to on **29-08-2024.** Therefore if any person(s) had any right objection to the said claims of the Plaintiff, he/they may approach the above said Hon'ble Court by **10:30 a.m, on 29-08-2024** either in person or through their counsels duly instructed, otherwise, the matter will be decide exparte.

//BY THE ORDER OF COURT//
**A.S.N MURTHY, Advocate**
H.No.7-2-86/3/3, E.N Reddy Complex, Mallikarjuna Nagar, Bairamalguda, Saroor Nagar, R.R District-500 079.
**Mobile No. 9966012274,**
**E-MAIL ID: akulamurthy@gmail.com.**

**IN THE COURT OF THE XXVI ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS AT: HYDERABAD**
**I.A No. 1243 OF 2022**
**IN**
**O.S. No. 589 OF 2009**

BETWEEN:
**Ande Srisailam**
**...Petitioner/Petitioner/Plaintiff**
AND
**Nirmala (died) per LRs Dr. V Daya Sagar Rao & others**
**...Respondents/Respondents/Defendants**

To,
**(R-7) Smt. V. Deepthi D/o Dr. V. Dayasagar Rao,** aged about 50 years, R/o C/o Plot No.1312, Road No.62, Jubilee Hills, Hyderabad - T.S. 500033.

Please take notice that my client Ande Srisailam, filed a civil suit in O.S. No.589 of 2009 for declaration of title and recovery of possession against Nirmala & others, while pending the suit the said Nirmala died intestate on 07-07-2021 leaving behind you i.e., Smt. V. Deepthi and your father Dr. V. Dayasagar Rao, as her legal heirs and successors as such my client filed a LRs petition, abetment petition to set aside 60 days abetment in I.A No.1243 of 2022 in O.S No.589 of 2009 and the notices sent to you were not served on you as such this Hon'ble Court ordered substituted service of notice to you through public newspaper, therefore you are hereby directed to attend before the above mentioned court at 10.30 A.M. on 28-08-2024 in-person or through your counsel failing which the matter will be decided as per law.

"By Order of the Court"
**Sd/- M/s M. ANAND RAO**
**Advocate**
Off: 1-8-1/A/2/A & B, 3rd Floor, Baghlingampally 'X' Roads, Hyderabad-500044.
**Mobile: 08121000558**

**IN THE COURT OF THE XXVI ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS AT: HYDERABAD**
**I.A No. 1244 OF 2022**
**IN**
**O.S. No. 589 OF 2009**

BETWEEN:
**Ande Srisailam**
**...Petitioner/Petitioner/Plaintiff**
AND
**Nirmala (died) per LRs Dr. V Daya Sagar Rao & others**
**...Respondents/Respondents/Defendants**

To,
**(R-7) Smt. V. Deepthi D/o Dr. V. Dayasagar Rao,** aged about 50 years, R/o C/o Plot No.1312, Road No.62, Jubilee Hills, Hyderabad - T.S. 500033.

Please take notice that my client Ande Srisailam, filed a civil suit in O.S. No.589 of 2009 for declaration of title and recovery of possession against Nirmala & others, while pending the suit the said Nirmala died intestate on 07-07-2021 leaving behind you i.e., Smt. V. Deepthi and your father Dr. V. Dayasagar Rao, as her legal heirs and successors as such my client filed a LRs petition, for Sec.5 petition to condone the delay of 418 days in I.A No.1244 of 2022 in O.S No.589 of 2009 and the notices sent to you were not served on you as such this Hon'ble Court ordered substituted service of notice to you through public newspaper, therefore you are hereby directed to attend before the above mentioned court at **10.30 A.M. on 28-08-2024** in-person or through your counsel failing which the matter will be decided as per law.

"By Order of the Court"
**Sd/- M/s M. ANAND RAO**
**Advocate**
Off: 1-8-1/A/2/A & B, 3rd Floor, Baghlingampally 'X' Roads, Hyderabad-500044.
**Mobile: 08121000558**



ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన జెట్ట కిషోర్‌ను సత్కరిస్తున్న ఉత్సవ కమిటి నేతలు

## ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడిగా జెట్ట కిషోర్

**ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షునిగా బిఆర్ఎస్ సీనియర్ నేత జెట్ట కిషోర్ నియమితులైయ్యారు. ఈ మేరకు ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిని ఎన్నుకుంటూ తీర్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జెట్ట కిషోర్ మాట్లాడుతూ ఉప్పల్‌లో గణేష్ ఉత్సవాలు విజయవంతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఉత్సవాలకు ప్రతి ఒక్కరు తమ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి మాజీ అధ్యక్షుడు బోరంపేట రామరాజు, నేతలు ఈరెల్లి రవీందర్‌రెడ్డి, మేధిని రాజు, బి.నిరంజన్‌చారి, ఏమాండ్ల రాంరెడ్డి, గ్రామ పెద్దలు శామీర్‌పేట వినోద్‌రెడ్డి, కమ్మ లక్ష్మణ్, రమాకాంత్‌రెడ్డి, పబ్బతి శేఖర్‌రెడ్డి, చింతల నరసింహారెడ్డి, సుక్క కిరణ్, లింగంపల్లి అనిల్, అల్వాల నాగరాజు, గంధం సంపత్, అలెగ్జాండర్, నరేష్, ఆలే నరేందర్, పంగ మహేందర్‌రెడ్డి, శ్రీనివాసాచారి, కడిగే శేఖర్, సాయిరాజ్‌రెడ్డి, బాలు, అంజిరెడ్డి, జహంగీర్, నరేందర్‌రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన రాజీవ్



మహిళా కాంగ్రెస్ కార్యకర్తలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న సునీతారావు

**హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** రాజీవ్‌గాంధీ దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించారని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితారావు అన్నారు. ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం బాగ్‌అంబర్‌పేట డివిజన్ పరిధిలోని భగత్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సునీతారావు మాట్లాడుతూ రాజకీయాల్లో కూడా మహిళలకు భాగస్వామ్యం కల్పిన రాజీవ్‌గాంధీ సేవలను మహిళాలోకం ఎన్నటికీ మరవదని అన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశంలో ఐటీ సృష్టికర్తగా పేర్కొన్నారు. యువతకు రాజీవ్‌గాంధీ స్ఫూర్తిదాయకమని అన్నారు. సోనియా గాంధీ పట్టుదల వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కుటుంబాన్ని అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నారీ న్యాయం సమ్మేళన్ సమారోహ కార్యక్రమం ద్వారా పార్టీకి పనిచేస్తూ వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు దేవయాని, ప్రధాన కార్యదర్శి సైనాస్ బేగం, కోమల్ బాయ్, నజం సుల్తానా, బ్లాక్ ప్రెసిడెంట్‌లు షకీలా, వనజ, డివిజన్ అధ్యక్షులు శాంతమ్మ, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయంలో ఘనంగా రాజీవ్ జయంతి

**సరూర్‌నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని మంగళవారం మంద మల్లమ్మ చౌరస్తాలోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు, తెలంగాణ పట్టణ ఆర్థిక మరియు మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే చల్లా నర్సింహారెడ్డిలు రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దాల దశరథ, చల్లా కవితా బాల్‌రెడ్డి, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, కీసరి యాదిరెడ్డి, ఏడుదొడ్ల సురేందర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, పరశురాం, వెంకటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవీరాంజనేయ భక్త సమాజం అధ్యక్షుడిగా సామ బాబుల్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, ఊరేగింపులు, లడ్డూ వేలాల్లో ప్రసిద్ధి చెందిన బడంగ్‌పేట్‌లోని ప్రఖ్యాత శ్రీ వీరాంజనేయ భక్త సమాజం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. స్థానిక బస్టాండ్, లైబ్రరీ చౌరస్తాలో మహా గణపతి స్టేజి వద్ద సమావేశమైన గ్రామ ముఖ్యులు, అసోసియేషన్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎను న్నకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా సామ బాబుల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా వై.ప్రభాకర్, కర్రె లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శులుగా లాల సందీప్, బంగారు రాహుల్, కోశాధికారిగా బెల్దె జగదీశ్వర్‌రాజు, కార్యదర్శిగా సామ సుధాకర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మోర యాదగిరి, మరాఠి యాదగిరి, భీమ, పెద్దబావి మహేశ్వర్‌రెడ్డి, తోర్పునూరి మహేందర్‌గౌడ్, అంకంగారి శ్రీనివాస్‌గౌడ్, సలహాదారులుగా సామ సంజీవరెడ్డి, నడికుడ యాదగిరి, పెద్దబావి ఆనంద్‌రెడ్డి, భీమిడి జంగారెడ్డి, గుర్రం మల్లారెడ్డి, కర్రె బల్వంత్, మోర లోకం, లిక్కి కృష్ణారెడ్డి, సూర్గంటి అర్జున్, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, బంగారు ప్రభాకర్, గౌర శ్రీనివాస్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి తదితరులు ఎన్నికయ్యారు.

## బిజెవైఎం, మహిళా మోర్చా అధ్యక్షుల నియామకం

**ఎల్.బి.నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** సరూర్‌నగర్ డివిజన్ బీజేవైఎం, మహిళా మోర్చా అధ్యక్షుల నియామకం జరిగింది. డివిజన్ అధ్యక్షుడుగా కొండా రాజేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా యు.త్రివేణిని నియమిస్తూ జారీచేసిన నియామక పత్రాలను సరూర్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సిద్ధుముదిరాజ్ వారికి డివిజన్ బీజేపీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి సురేష్‌ముదిరాజ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాష్ పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతిని చాటిచెప్పే తీజ్‌పండగ:అరవింద్‌శర్మ

**ఎల్.బి.నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** గిరిజన సంస్కృతిని చాటిచెప్పేదే తీజ్‌పండగా అని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ బంజారాబస్తీలో గుడిపూజారి బాలునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్‌ఉత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరవు నుండి, కాపాడే ప్రకృతి పండుగ తీజ్ అన్నారు. తీజ్‌ను ఎనిమిది రోజుల పాటు పూజించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారని, ఈ ఉత్సవాలను పెళ్ళికాని ఆడపిల్లలే నిర్వహిస్తారని అన్నారు. బతుకమ్మను పూలతో అలంకరించినట్లే తీజ్‌లో గోధుమ మొలక లను పూజించ డం లంబాడీల ఆనవాయితీ అన్నారు. బంజారాల సంస్కృతికి దర్పణం పట్టే విధంగా తీజ్ ఉత్సవాలు జరుపుకోవడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమం లో జగన్మోహన్‌రెడ్డి, జాహిద్, కృష్ణానాయక్, దశరథనాయక్, శీనునాయక్, శుక్రునాయక్, దశ్రునాయక్, రవినాయక్, కవిత, లక్ష్మి పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**తలకొండపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త** వర్షాకాలం సీజన్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తలకొండపల్లి జెడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఉప్పల డాక్టర్ అఖిల్ మరియు తలకొండపల్లి ఎంపిపి నిర్మల శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో 196 మంది రోగులకు జనరల్ మరియు బిపి షుగర్ పరీక్షలు చేసిన జలుబు దగ్గు గొంతునొప్పి వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల భారీన రోగులకు 196 మందికి మందులు అందజేయడమే కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీజనల్ రక్షించుకో వైదు ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ అన్నం మోహన్‌రెడ్డి మీసాల మధు మహేష్ మాజీ ఉపసర్పంచ్ చంద్రమౌళి వంశీ శివ పొట్టిమైసయ్య మల్లయ్య పెంటయ్య లక్ష్మయ్య నరసింహ గ్రామపెద్దలు నాయకులు యువకులు ఈ కార్యరకమంలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు.

## క్రీడాకారులకు డోకూర్ ప్రభాకర్‌రెడ్డి ప్రోత్సాహం

**తలకొండపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త**

క్రీడలకు ప్రోత్సాహకరం అందిస్తున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం తలకొండపల్లి మం డలం రాంపూర్ గ్రామంలో గ్రామయువకులు మరియు క్రీడాకారుల కోరిక మేరకు మంగళవారం డోకురి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో వాలీ బాల్ క్రీడాకు సంబందించిన బాలు మరియు నెట్టును క్రీడాకారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు కృష్ణారెడ్డి కా ంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరి మోహన్‌రెడ్డి యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మధు ప్రవీ ణ్‌రెడ్డి గ్రామయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపంగి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు కాకి శివ తిక్కల శివ ముక్తాల బాలకృష్ణ మీసాల పర్వతాలు మరియు క్రీడాకారులు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి దన్యవాదాలు తెలియజేశారు.

## ఉత్తమ ఎంపిడివో అవార్డు గ్రహీతకు బిజెవైఎం సన్మానం

**తలకొండపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త**

ఉత్తమ ఎపిడివోగా అవార్డు అందుకున్న శ్రీకాంత్‌ను బిజెవైఎం తలకొండపల్లి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మ అనిల్ ముదిరాజ్ బిజెవైఎం కల్లకుర్తి అసెంబ్లీ కన్వీ నర్ మాట్లాడుతూ ఆగస్టు 15న జాతీయ దినోత్సవం పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందిం చడం జరిగింది. దీనిలో భాగంగా తలకొంపడపల్లి మండలంలో ఎపిడి వోగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ ఉత్తమ అవార్డు పొందడంతో తలకొండపల్లి మండలానికి పేరు తీసుకొచ్చినటువంటి శుభసందర్భం గా మండల ప్రజలు అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. మీసేవలు మరింత విస్తృతంచేసి మండలాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోర దం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపివో రఘువ ఏఈ విద్యాసాగర్ రా ధా కృష్ణ శివ అధికారులు మరియు నాయకుల గణేష్ ముదిరాజ్ రాము నందీష్ మహేష్ రాజశేఖర్ ఉదయ్ శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పాటుపడాలి

**మర్పల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఎక్కరు తమకు తోసిన విదంగా పాటుపడాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని మరుగు దొడ్లు పరిశు భ్రంగా ఉంచడమే నా లక్ష్యమని అన్నారు. జస్టిస్ కొండా మాధవరెడ్డి పౌండేషన్ ఆధ్వర్యంలో పార్లమెంట్ పరిదిలోని సుమారు300 పాఠశాలల్లోమరుగు దొడ్లు శుభ్రం చేస్తున్నామనీ అన్నారు. సమాజంలో బాధ్యత ఉన్న ప్రతి ఎక్కరూ ప్రభుత్వ పాఠశాలలఅభివృద్ధికి పాటుపడా లని తమ వంతు సహాయం చేసి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయ్యాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జాల్లా అధ్యక్షు లు మాధవరెడ్డి, జాల్లా కార్యదర్శీ మల్లేష్‌యాదవ్, మండల అధ్యక్షులు రమేశ్వర్‌రెడ్డి, నాయకులుకేపి రాజు, లక్ష్మణ్ ,శ్రీధర్‌రెడ్డి, రమేష్, లక్కి రామ్, అంజయ్య, పలువురు నాయకులు పౌండేషన్ ఇంచార్జి రాములు ముదిరాజ్ శేఖర్, సంగమేశ్ యప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైలుకింద పడి యువకుడు ఆత్మహత్య

**నందిగామ, ఆగస్టు 20 ప్రభాతవార్త :** నందిగామ మండల కే ంద్రానికి చెందిన ఎండి ఖాజా (23) అనే యువకుడు చంద్రాయన్ కూడ సమీ పంలో గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు షాద్‌నగర్ స్టేషన్ మాస్టర్ అబిడేషి యాదవ్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్వర్ తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది . ఈ దర్ఘటనలో మృతుడి త మొండెం వేరేవేరుగా పడి ఉన్నాయి. ఈ సంఘటనపై హెడ్ కానిస్టేబుల్ మల్లేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రక్షాబంధన్

**షాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని షాబాద్ మండల కేంద్రంలో బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా షాబాద్ ఇన్స్‌స్ట్రక్టర్ కాంతారెడ్డి, ఎస్సైలు నవీన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డిలకు రాఖీలుకట్టారు. బస్వరాజ్ గుప్తా, బికె శకుంతల, బికె మంజుల, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### ప్రేమానురాగానికి ప్రతీక రక్షాబంధన్

**నందిగామ, ఆగస్టు 20 ప్రభాతవార్త :** అన్నాచెల్లెళ్ల అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగానికి ఆత్మీయత అనుబంధానికి సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన రాఖీ పండగను ప్రతి ఇంటా ఇంటిల్లిపాది ఆనందో త్స వాల మధ్య జరుపుకున్నారు. అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించుకుని విందు వినోదాలు జరుపుకున్నారు.

## ఇచ్చినమాట నిలబెట్టుకునేది కాంగ్రెస్ పార్టీ

**బొంరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు నల్లమల్ల మొగులయ్య**

**కుల్కచర్ల, ఆగస్టు 20 ప్రభాతవార్త : ఇచ్చిన మాట నిలబెట్టుకునేది కాంగ్రెస్ పార్టీ అని** బొంరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు నల్లమల్ల మొగులయ్య అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని బొంరెడ్డిపల్లి గ్రామంలో సిఎం రేవంత్‌రెడ్డి మరియు రామ్మోహన్‌రెడ్డి పరిగి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుగ్గయ్య దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య కమిటీ సభ్యులు వాటర్‌మాన్ వెంకటయ్య డీజే దస్తయ్య నరసింహారెడ్డి బొక్క రవి ఒక్క నరేష్ పుట్టి కేశవులు దండు బాలయ్య పుట్టి శ్రీశైలం శ్రీనివాస్ బొక్క మొగులయ్య బచ్చయ్య హనుమంతు నర్సింలు రమేష్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డికి రాఖీ కట్టిన అనితలాలయ్య

**శామీర్‌పేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**

మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి నివాసానికి శామీ ర్‌పేట మండల మాజీ జడ్పీటిసి సభ్యురాలు ఎం.అనితలాలయ్య వెళ్లి రాఖీ పండుగను పురస్కరించుకుని రాఖీని కట్టి శుభాకాంక్షలు తెలియ జేశారు. మంగళవారం ఉదయం శామీర్‌పేట మండలం నుంచి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసానికి మాజీ జడ్పీటిసి సభ్యురాలు ఎం.అనిత లాలయ్య వెళ్లి మర్యాద పూర్వకంగ కలిసి రాఖీని కట్టి సోదర,సోదరీ బంధంతో ప్రేమా ఆప్యాయతను చాటారు. భవిషత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్. మోహన్‌రెడ్డి, మండల నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, ఎం.లాలయ్య, మేడి రవి, పలువురు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

**శామీర్‌పేట, ఆగస్టు 20, ప్రభాతవార్త** మజీద్‌పూర్, శామీర్‌పేట గ్రామాలకు చెందిన బాధితులకు ఆరోగ్య చికిత్సల నిమిత్తం ఖర్చుల కోసం సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహాయం మంజూరు కావటంతో చెక్కుల ను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి వారికి అంద జేశారు. మంగళవారం శామీర్‌పేట గ్రామానికి చెందిన సిహెచ్ సావిత్రికి 30వేల రూపాయలు, మజీద్‌పూర్ గ్రామానికి చెందిన బి.జయంతికి 60వేల రూపాయలు సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయినట్లు వారి ఆరోగ్య ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులను ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, మేడి రవి, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయంను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూస్తాం

**ఎడి సత్యనారాయణ**

**ధారూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని విద్యుత్ సమ స్యలు తలెత్తకుండా చూస్తామని ఏడి సత్యనారాయణ అన్నారు. మంగ ళవారం మండల కేంద్రంలోని స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో పర్య టించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ధారూర్ సబ్ స్టేషన్‌కు బ్యాకప్ కోసం నాగసమందర్ సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యుత్ సరఫ రాపై ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఆయనతోపాటు ఏఈ వేణుగోపాల్ రెడ్డి స్థానిక నాయకులు ముజఫర్ బాబా ఖాన్ జాకీర్ అశోక్ ముదిరాజ్ యూనుస్ ఇబ్రహీం విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో భారీ వర్షం

**ఇళ్లలోకి వచ్చిన నీరు.. అధికారులు అప్రమత్తం**

**నందిగామ, అగస్టు 20 ప్రభాతవార్త :** నందిగామ మండలకేంద్రంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. వర్షం దాటికి నందిగామ ఎస్సీ వాడకు చెందిన తుప్పుడు పోచమ్మ ఇల్లు ధ్వంసమై ఇంట్లోకి నీళ్లు చేరి నితా ్యవసర సరుకులు పనికిరాకుండా పోయాయి. పరిస్థితి తెలుసుకున్న రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులు ఆదేశాలమేరకు ఆర్ఐ రోజా పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డిలు నిరాశ్రయులైన బాధితురాలు తప్పుడు పోచ మ్మ ఇంటిని సందర్శించి విచారణ చేపట్టారు. ఈ విషయమై బాధితురాలికి న్యాయం జరిగేలా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారు లు బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. వర్షందాటికి నష్టపోయిన బాధితురాలి కుటుంబానికి తక్షణసాయం కింద నిత్యావసర సరుకులు ఇచ్చి ఆదుకుంటామని తాజా మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ పేర్కొన్నారు. మాజీ ఎంపిటిసి వెంట ఎర్రగారి రమేష్ బొమ్మగల నరసింహ తడకల జంగయ్య ఉన్నారు.

## మండల వ్యవసాయ అధికారి రాగమ్మ బదిలీ

**మొయినాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త** సుదీర్ఘ కాలం మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు నిర్వహించి రైతులతో మమేకం అయి సేవలు అందించిన వ్యవసాయ అధికారి రాగమ్మ బదిలీ కావడంతో మంగళవారం వీడ్కోలు సన్మానం చేశారు. బదిలీ కావడంతో సన్మానం చేయడానికి రైతులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు ఫర్టిలైటర్ దుకాణం డీలర్లు అభిమానులు తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వీడ్కోలు సన్మాన కార్యక్రమం జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి ఘనంగా నిర్వహించారు. ఎంపిడివో సంధ్య ఎంఈవో వెంకటయ్య ఏఈవోలు కుమార్ సునీల్ ఫర్టిలైజర్ డీలర్లు బాల్‌రెడ్డి నీరంజన్‌రెడ్డి భానుప్రతా ప్‌గౌడ్ రంగారెడ్డి కొమురయ్యలు బహుమతి ప్రధానం చేసి శాలువా పూలమాలలతో సన్మానించారు. వారితోపాటు శ్రీరాంనగర్ సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి మాణెమ్మ సీని యర్ నాయకులు మాసుల నీలకంఠం కాశింబౌలి మాజీ సర్పంచ్ జి మహేందర్‌రెడ్డి తోలుకట్టా మాజీ సర్పంచ్ సత్యనారాయణ మోత్కుపల్లి మాజీ సర్పంచ్ కె రత్నం సీనియర్ నాయకులు గడ్డం వెంకట్‌రెడ్డి కొత్త నర్సింహ్మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఎల్య య్యగౌడ్ మద్రి రవీందర్‌రెడ్డి రైతులు వీరప్ప బస్వరాజులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే బదిలీపై వెళ్లిన రాగమ్మతోపాటు కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఏఓ అనురాధను సైతం రైతులు సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార ్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ కోంపల్లి అనంతరెడ్డి పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి ఎం నర్సిం హ్మారెడ్డి హనుమంత్‌రెడ్డి కీసర సంజీవరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

**కందుకూరు, అగస్టు 20, ప్రభాతవార్త:** కుటుంబ కలహాలతో వివాహిత మహిళ బలవన్మరనానికి పాల్పడిన సంఘటన కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిదిలో జరిగింది. స్థానికులు మృతురాలి బంధువులు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈవిదం గా ఉన్నాయి. మండల పరిదిలోని మాదాపురం గ్రామానికి చెందిన మంద శ్రీనివాస్ వివాహం అదిబట్ల గ్రామానికి చెందిన సువర్ణతో 13 సంవత్సరాల క్రితం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు సజావుగా సాగుతున్న వీరి కుటుంబంలో శ్రీనివాస్ అక్రమ సంబందం చిచ్చుపెట్టింది. ఈ విషయమై ప్రశ్నించిన సువర్ణతో శ్రీనివాస్‌వారి కుటుంబ సభ్యుల వేదింపులు పెరిగిపోయాయని అక్రమంలో 19 వతేదీ సోమవారం రాత్రి సువర్ణను చిత్రహింసలకుగురిచేయడంతో మనస్తాపం చెందిన సువర్ణ ఇంట్లో ఉరివేసుకుని బలవ్మరణం చెందినట్లు తెలిపారు. మృతురాలి సోదరుడు అకనపల్లి క్రిష్న పిర్యాదుమేర కేసునమోదుచేసుకున్న కందుకూరు పోలీసు ఎస్ఐ బి పరమేష్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు, వివిద కోనాలలో కేసు దర్యాపు జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలి

**కాంగ్రెస్ సునామీలో బిజెపి, బిఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయం**

**జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి**

**పెద్దేముల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణిఅన్నారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్ అధ్వర్యంలో మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలో రాజీవ్‌గాంధి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ఆధునిక భారత కీర్తి మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధి అని గుర్తుచేశారు. భారతదే శంలో సాంకేతిక విప్లవానికి మార్గదర్శకులు రాజీవ్‌గాంధి అని కొనియాడారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడు పుతు అభివృద్ధి చేశారని అన్నారు. దేశం మేలుకోరి పనిచేసిన ఏకైక నాయకుడు రాజీవ్‌గాంధి అని గుర్తుచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తామంటు ప్రగల్బాలు పలుకుతున్నారని, ఆ రెండు పార్టీలు కాంగ్రెస్ సునామీలో కొట్టుకుపోవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నాయకులు కుటుంబ పాలనను సాగిస్తున్నారని ఆయా పార్టీలు చేస్తున్న ఆరోపణలను ఖండించారు. నిరుపేదలకుఅండగా ఉంటు వారి కష్టనష్టాలలో పాలుపంచుకునేది కాంగ్రెస్ నాయకులేనని గుర్తుచేశారు. అభివృద్దిని మరిచి స్వలాభం కోసం పనిచేసింది బిఆర్ఎస్‌నా యకులేనని ఆరోపించారు. చెప్పింది చేయడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని స్పష్టంచేశారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసి కీన్వనర్ యండి, రియాజ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నల్లా ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్ కుమార్ గుప్తా, బీసీ సెల్ కార్యదర్శి వడ్ల ఆనందచారీ, గ్రామ కమిటి అధ్యక్షుడు డివై నర్సిములు, ఉపాధ్యాక్షుడు బోయిని అంజిలయ్య, మాజీ యంపిటిసి శంకర్, మాజీ కోఆప్షన్ సభ్యులు నసీర్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు శంకర్ నాయక్, బాబుసింగ్, రాజరత్నం, సాయిబాబా, పాల్గొన్నారు.

## కుల నిర్మూలనకు పాటుపడిన మొదటి వ్యక్తి నారాయణగురు

**-మాజీ మంత్రి డొక్కామాణిక్యవరప్రసాద్**

**చిక్కడపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:** మానవులందరికీ ఒకే కులం, మతం, దేవుడు అనే భావన వ్యాప్తి కోసం పోరాడిన సంఘసంస్కర్తలలో ఒకరు సామాజిక తత్త్వవేత్త నారాయణగురు అని మాజీ మంత్రి డొక్కామాణిక్యవరప్రసాద్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్, జాషువా, పూలే, పేరియార్ లిటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణగురు 170వ జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా సత్యబాయి శివరాజ్, పి.ప్రభాకరరావు రూపొందించిన సామాజిక తత్త్వవేత్త 'నారాయణగురు' పుస్తకాన్ని ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. ప్రముఖ కవి విల్సన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డొక్కామాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ దేశంలో అందరికంటే ముందు కుల నిర్మూలన కోసం ధృఢసంకల్పంతో పనిచేసిన వ్యక్తి నారాయణగురు అని, సంఘసంస్కరణ కోసం ఒక ఆలోచనతో పాటు యాక్షన్‌ప్లాన్‌తో ముందుకు సాగిన వ్యక్తి అని అన్నారు. భారతీయ మూలాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి సంఘసంస్కరణలకు శ్రీకారంచుట్టారన్నారు. కులాంతర వివాహం ప్రోతనసహించారని అన్నారు. డాక్టర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ నారాయణగురు సామాజిక సిద్ధాంతంపైనే తన జీవితకాల పనిచేశారని అన్నారు. అగ్రకులాల ఆలయాలకు పోటీగా 40 నుంచి 50 దేవాలయాలను అట్టడుగువర్గాల ప్రజల కోసం నిర్మించిన వ్యక్తి నారాయణగురు అని అన్నారు. సామాజిక దురాచారాలను తీవ్రంగా ప్రశ్నించారని, వెనుకబడిన కులాలకు విద్య, వైద్యం, అభివృద్ధి కోసం నారాయణగురు పనిచేశారని అన్నారు. హిందూమతానికి ఆయన వ్యతిరేకి కాదని, ఒకే మతం, ఒకే దేవుడు నినాదంతో నారాయణగురు పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథవాలే) జాతీయప్రధాన కార్యదర్శి పేరం శివనాగేశ్వరరావు, విసికె పార్టీరాష్ట్ర మహిళావిభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధ, హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులు గీత రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పద్య పౌరాణిక నాటకాలు తెలుగువారి సంపద

**-ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం**

**చిక్కడపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:** పద్యపౌరాణిక నాటకాలు తెలుగువారి సంపద అని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అన్నారు. మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హన్మంతరావు కళావేదికలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో జానపద శాస్త్రీనతయ కళావేదిక నిత్యవేడుకలో భాగంగా శ్రీకృష్ణరాయబారం పద్యపౌరాణిక నాటక ప్రదర్శన కార్యక్రమం జరిగింది. కృష్ణుడిగా టి.సత్య నారాయణ, సంజీవరావు దుర్యోధనునిగా నటన ఆహార్యం పద్య పఠనం ప్రశంసనీం. ఇతర పాత్రల్లో జంధ్యాల సుబ్బలక్ష్మి, తెనాలి పంతులు రామ్మోహన్, లింగమయ్య, నరసింగరావు రాములు పాత్రోచితంగా నటించి నాటకాన్ని రక్తికట్టించారు. పాడుతాతీయగా ఫేమ్ రాజాబాబు సంగీతం మధురంగా అందించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సుదీర్ఘ రాగాలాపన ప్రేక్షకుల స్పందనలతో పౌరానిక నాటక ప్రదర్శన ఉండేదని గుర్తుచేశారు. సభకు అధ్యక్షత వహించిన సీనియర్ పాత్రికేయులు శంకరనారాయణమాట్లాడుతఊూ రాజీవ్‌గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ప్రదర్శన, అవార్డులను అందించడం వంటి నిర్వహించడం అభినందనీయమన్నారు. యువకళావాహిని అధినేత లంకలక్ష్మినారాయణకు 'రాజీవ్ వ్యాఖ్యాన రత్న', కవి నాగభైరవ అరుణకుమార్, నటులు సత్యనారాయణ, మామిడి సంజీవరావులకు 'రాజీవ్ స్మారక పురస్కారం'తో సత్కరించారు. సంస్థ కార్యదర్శి అనీల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## కోలకత్తా తరహా ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలి : వక్కలంక

**ఎల్.బి.నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** కలకత్తాలో వైద్య విద్యార్థిని పై అత్యాచారం తరహా సంఘటనలు చోటు చేసుకోకుండా ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. డాక్టర్లు, నర్సులపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కోల్‌కత్తా వైద్య విద్యార్థిపై దారుణానికి పాల్పడిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఈఐ కేసును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడిని వెంటనే శిక్షపడిన చర్యలు చేపట్టాలని కోరారు. ఉస్మానియా, గాంధీ, ఆసుపత్రుల ప్రిన్సిపల్ ఆసుపత్రులు సూపరిండెంట్లకు డాక్టర్లు నర్సింగ్ ఆఫీసర్లు వైద్య సిబ్బందికి భద్రత కల్పించాలని కోరారు.

## పేద వధువులకు ఉప్పల ఫౌండేషన్ చేయూత

**ఎల్.బి.నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** నిరుపేద వధువులకు ఉప్పల ఫౌండేషన్ ఎప్పుడూ అండగా నిలుస్తుందని ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. నాగోల్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త క్యాంపు కార్యాలయంలో సోమవారం వారాసిగూడకి చెందిన కోమటి వరలక్ష్మి సత్యనారాయణ కుమార్తె రేఖ, సిద్దిపేట జిల్లా తడ్కపల్లి గ్రామానికి చెందిన అల్లిమల్లి సుజాత పరుశరాములు కుమార్తె అనూష వివాహానికి అవసరమైన పూస్తె మట్టెలు, చీర, గాజులను కానుకగా అందజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక పేద కుటుంబాలకు చెందిన వారికి పుస్తెమట్టెలు, చీర, గాజులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్‌రావు, రమేష్‌గురుస్వామి, మహిపాల్ పాల్గొన్నారు.

## అత్యాచారం చేసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలి: సిఇవో శ్రీనివాసరావు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** కోల్‌కత్తాలో పిజి వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఓజోన్ హాస్పిటల్ సీఈఓ శ్రీనివాసరావు అన్నారు. అఘాయిత్యాన్ని ఖండిస్తూ కొత్తపేటలోని ఓజోన్ ఆస్పత్రి ముందు డాక్టర్స్, వైద్యసిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి, నల్ల బెలూన్లతో నిరసన వ్యక్తం చేశారు. ఒపి సేవలను నిలిపివేసి ఆస్పత్రి ఎదురు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అమానుష ఘటనపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్స్‌పై జరిగే దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలన్నారు. నిందితులను కఠినంగా శిక్షించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ దీప్తి, పెద్దఎత్తున జూనియర్ డాక్టర్లు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి కోట నీలిమ**

**బేగంపేట ఆగస్టు 20, ప్రభాతవార్త :** దేశ ప్రగతి సామాజికాభివృద్ధికి బాటలు వేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జి డా.కోట నీలిమ అన్నారు. మంగళవారం రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమీర్పేట్ బుద్ధనగర్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని కోట నీలిమ పునఃప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న వయసులోనే పార్టీ కార్యకలాపాలను ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేసిన రాజీవ్ అన్ని తరాల రాజకీయ నేతలకు ఆదర్శప్రాయుడన్నారు. పేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎనలేని సేవలు అందించారని, కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం పాటు పడదామని పిలుపు నిచ్చారు. రాజీవ్‌గాంధీ స్ఫూర్తిగా పార్టీ సేవలను మరింత విస్తృత చేస్తామన్నారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసిన నేతలు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు డా.రవీందర్ గౌడ్, విశాల్ సూధం, ఎస్.ఎస్.రెడ్డి, అభిషేక్ అడపా, షేక్ గౌస్, గొలుసుల సత్యనారాయణ, ఐవన్ వాజ్, మునీర్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీ హుస్సేనీ ఆలంలో బెంగాలీ మహిళ అదృశ్యం

**చార్మినార్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ హుస్సేనీఆలంలో ఓ బెంగాలీ గృహిణీ అదృశ్యమైన సంఘటన హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ నర్సింహ్మా కధనం ప్రకారం.....హుస్సేనీఆలం ప్రాంతాలకి చెందిన మహ్మద్ ముజీబ్ (360, రుక్సానా ఫర్వీన్ (30) భార్యా భర్తలు, వీరికి ఇద్దరు పిల్లలు కలరు. మహ్మద్ ముజీబ్ వృత్తి రీత్యా టైలర్, కాగా మే నెల 25వ తేదీన రుక్సానా ఫర్వీన్ ఎవరికి చెప్పకుండ ఇంటి నుంచి వెళ్లి పోయింది. రుక్సానా ఫర్వీన్ కోసం కుటుంబ సభ్యులు అన్న చోట్ల గాలించిన ఫలితం లేక పోయింది. తన భార్య రుక్సానా ఫర్వీన్ కనిపించటం లేదంటూ భర్త మహ్మద్ ముజీబ్ హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన రుక్సానా ఫర్వీన్ బెంగాలీ, హిందీ భాషలు మాట్లాడుతుంది. ఈ కేసును హుస్సేనీ ఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్:చిలుక

**ఎల్బీనగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని ఉపేందర్‌రెడ్డి నివాసంలో రాఖీపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డికి పలువురు మహిళలు రాఖీకట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరూ మహిళలను తమ సోదరీమణులుగా భావించి, అండగా ఉన్నప్పుడే అందరికి నిజమైన సార్థకత లభిస్తుందన్నారు. తన సోదరుడు గొప్పగా ఉండాలని, తనకు కొండంత అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ సోదరి కట్టే రక్ష ఈ రాఖీ. సమాజంలో సోదర భావాన్ని పెంపొందించి, ప్రేమానుబంధాల్ని పెంచాలని కోరారు.



మసాబ్‌ట్యాంక్ జెఎన్‌టియులో దివంగత్ నయీద్‌బిన్ మహ్మద్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిప్ ప్రొ. టి.గంగాధర్, హమీద్‌బిన్ సయీద్ బాబాదర్





బంజారాహిల్స్‌లో ప్రపంచ అథ్లెటిక్ లేబుల్ రేస్ లోగోను ప్రారంభించిన నిఖిత్ జరీన్, ఎన్ఎండిసి అధికారులు శిరీష్ లాలన్, అమితవ్‌ముఖర్జీలు